RNI : APTEL/25/A0108

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 01 సంచిక : 338, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 5, /- సోమవారం - 16 - మార్చి - 2026

published From : YSR Kadapa. circulated by Kurnool I Anantapuram I Chitoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad and Telangana

## భారీ ఎన్‌కౌంటర్.. పాక్ ఉగ్రవాది హతం




విధి నిర్వహణలో జేసీవో వీరమరణం

ఒక పాక్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి

## నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా.. తక్షణమే అమల్లోకి కోడ్.. మే 4న ఫలితాల వెల్లడి




మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు

ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది

ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది

అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్

## నోటిఫికేషన్‌కు ముందు మమతా బెనర్జీ కీలక నిర్ణయం..




### పెండింగ్ డీఏ విడుదల

ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని నిర్ణయం

ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు

## కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్‌ది విధ్వంసం.. హరీశ్‌రావు ఫైర్

- బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు
- కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారు
- రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు
- రేవంత్ రెడ్డి జూనియర్ యోగి అయిపోయాడని హరీశ్‌రావు విమర్శలు
- ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు




హైదరాబాద్: కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్ రెడ్డిది విధ్వంసమని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌లోని అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం..

## - కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

- డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనం
- డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు
- మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు
- ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుంది




అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు.

## 'కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి'.. ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ

ద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు

ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించింది

2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో..

కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం

ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవం




## నెతన్యాహును వెంటాడి చంపుతాం




ఇంటర్నెట్ డెస్క్: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గత కొంతకాలంగా బహిరంగ కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో రకరకాల వదంతులు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది. నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది.





### డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ...

## టీడీపీపై షర్మిల ఫైర్

అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ వ్యవహారంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో టీడీపీ ఎంపీ పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!




పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలు

# ఏపీలో నేటి నుండి "రైతన్న మీ కోసం".. చంద్రబాబు ఆదేశం!

**రైతులకు అవగాహనా కార్యక్రమం రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాలు రైతాంగ సంక్షేమానికి ఏపీ సర్కార్ పెద్దపీట**




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతాంగ సంక్షేమం కోసం రైతులకు అవగాహన కల్పించడం కోసం మార్చి 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు రైతులకు మద్దతుగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు అగ్రి టెక్, డీప్ టెక్ ద్వారా సాగు విధానాలపై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నారు.

రైతులకు అవగాహనా కార్యక్రమం

ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రారంభమవుతుందని తెలుస్తోంది. రైతు సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఏపీలోని రైతులు ఎల్నినో నేపథ్యంలో ముందస్తు అంచనా ప్రకారం ప్రాంతాలవారీగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ అవగాహన కార్యక్రమంలో సూచనలు పొందనున్నారు.

## పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ.. రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా - అమిత్ షా ఆగ్రహం




రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం

పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా

అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు - కాకాణి గోవర్ధన్ రెడ్డి




- పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారు
- డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు.
- సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదు

# భారీ ఎన్‌కౌంటర్.. పాక్ ఉగ్రవాది హతం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం మరోసారి తన శౌర్యాన్ని చూపింది. బారాముల్లా జిల్లా ఉరి సెక్టార్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఒక పాక్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ ఆపరేషన్‌లో భారత ఆర్మీ, జమ్ముకశ్మీర్ పోలీసులు కలిసి ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేశారు.

అసలేం జరిగిందంటే?

ఉరి సెక్టార్‌లోని బుచ్చార్ ప్రాంతం గుండా ఉగ్రవాదులు సరిహద్దు దాటేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన సైన్యం, మార్చి 14-15 మధ్య రాత్రి ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టింది. ఈ క్రమంలో పొదల్లో నక్కిన ఉగ్రవాదుల కదలికలను గమనించిన జవాన్లు వారిని హెచ్చరించారు. భద్రతా దళాలపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరపగా, ఎదురుకాల్పుల్లో ఒక పాక్ ఉగ్రవాది హతమయ్యాడు. ఘటనా స్థలం నుంచి ఏకే రైఫిల్, పిస్టల్స్, భారీగా మందుగుండు సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఇంకా ఎవరైనా నక్కి ఉన్నారేమోనన్న అనుమానంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

విధి నిర్వహణలో జేసీవో వీరమరణం

మరోవైపు పూంచ్ జిల్లాలో చేపట్టిన 'ఆపరేషన్ షేరీ కలాన్'లో ఒక విషాదం చోటుచేసుకుంది. అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో విధి నిర్వహణలో ఉన్న జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ సుబేదార్ సందీప్ కుమార్ ధాకా ప్రమాదవశాత్తు జారి పడిపోయారు. వెంటనే ఆయనను పోతాలోని మిలిటరీ ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆయన వీరమరణం పొందారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఈ ధీర జవానుకు వైట్ నైట్ కోర్ప్స్ ఘన నివాళులు అర్పించింది.

# నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా.. తక్షణమే అమల్లోకి కోడ్.. మే 4న ఫలితాల వెల్లడి

ఢిల్లీ: దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల కు నగారా మోగింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈసీ వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం.. అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ రెండు విడుతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడుత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడుత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో శాసనసభల పదవీకాలం మే, జూన్‌ల నెలల్లో వేర్వేరు తేదీల్లో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కూడా ఈసీ పూర్తిచేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు షెడ్యూల్ ప్రకటించారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. అందులో తమిళనాడులో 234, పశ్చిమబెంగాల్‌లో 294, కేరళలో 140, అస్సాంలో 126, పుదుచ్చేరిలో 30 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు.

# నోటిఫికేషన్‌కు ముందు మమతా బెనర్జీ కీలక నిర్ణయం.. పెండింగ్ డీఏ విడుదల

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ సహా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి ఆదివారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. అయితే, ఈ నోటిఫికేషన్ విడుదలవ్వడానికి కొన్ని గంటల ముందు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ మొదలైనట్లు మమతా బెనర్జీ వెల్లడించారు. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థల్లోని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, పంచాయతీలు, మున్సిపల్ సంస్థలు, ఇతర సంస్థల ఉద్యోగులకు ఈ డీఏ విడుదల వర్తిస్తుంది. ఈ నెల నుంచే ఉద్యోగులకు డీఏ అందుతుంది. మరోవైపు రాష్ట్రంలోని పురోహితులకు, మసీదుల్లోని ముయెజ్జిన్‌లకు అందిస్తున్న గౌరవ వేతనాన్ని కూడా పెంచారు. ప్రస్తుతం అందిస్తున్న రూ.1,500కు అదనంగా మరో రూ.500 అందించనున్నట్లు తెలిపారు. ఇకపై వారికి రూ.2,000 గౌరవ వేతనం అందుతుంది. ఈ పెంపుపై ప్రభుత్వానికి వారు చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు మమత తెలిపారు. అయితే, ఈ నిర్ణయాల్ని మమత.. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి కొన్ని గంటల ముందు తీసుకోవడం విశేషం. వీటికి సంబంధించిన ఆదేశాలు జారీ అవ్వడం, ఆర్థిక శాఖ ఆమోదం తెలపడం, ఈ ప్రక్రియ మొదలవ్వడం జరిగిపోయింది. దీంతో ఈ నిర్ణయాలపై ఎన్నికల నోటిఫికేషన్ ఎఫెక్ట్ పడదు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంటుందనే సంగతి తెలిసిందే. ఈ కోడ్ అమలులో ఉండగా, ఇలా ప్రజలకు లబ్ధి చేకూర్చే నిర్ణయాలు తీసుకోకూడదు. అందుకే మమత ముందే అప్రమత్తమై నిర్ణయం తీసుకుంది. ఇది వచ్చే నెలలో జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీకి మేలు చేస్తుందని మమత భావిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. ఏప్రిల్ 23న తొలి దశ, ఏప్రిల్ 29న రెండో దశలో ఎన్నికలు నిర్వహిస్తారు. మే 4న ఫలితాలు వెల్లడవుతాయి. నోటిఫికేషన్ వెలువడటంతో ఇప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

# కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్‌ది విధ్వంసం.. హరీశ్‌రావు ఫైర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌లోని అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్సీ సలీంతో కలిసి ముస్లిం మహిళలకు రేషన్ కిట్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మైనారిటీ నాయకులు సలీం ఇప్పటివరకు 10వేల తోఫా కిట్లను పంపిణీ చేశారని తెలిపారు. కేసీఆర్ నిరుపేదల గురించి ఆలోచించి షాదీ ముబారక్ పథకంతో లక్ష రూపాయలను అందజేసేవారని గుర్తుచేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక షాదీ ముబారక్ అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు. ఇమామ్ మోజమ్‌లకు వేతనం పెంచుతామన్నారని.. తులం బంగారం ఇస్తామని అన్నారని.. ఏ ఒక్కటీ ఇవ్వలేదని చెప్పారు. రెండున్నర సంవత్సరాల్లో ఒక్క ఇల్లు కట్టలేదు కానీ లక్ష ఇళ్లు కూల్చారని తెలిపారు. రేవంత్ రెడ్డి జూనియర్ యోగి అయిపోయాడని హరీశ్‌రావు విమర్శించారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్ రెడ్డిది విధ్వంసమని అన్నారు. కేసీఆర్ వచ్చాక మంచినీటి ఇబ్బందులు పోయాయని.. కానీ మళ్లీ మంచినీటి ఇబ్బందులు పోయాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్ ఎందుకు మాయమైందని ప్రశ్నించారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న నాయకుడు కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. మీ అందరి దయ వల్ల అల్లా దయవల్ల మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. మళ్లీ మంచి రోజులు రావాలని అన్నారు. రంజాన్ నెల పవిత్ర మాసమని.. ఏదైనా కోరుకుంటే జరుగుతుందని వ్యాఖ్యానించారు. నేడు ప్రపంచమంతా యుద్ధ వాతావరణం ఉందని తెలిపారు. సిలిండర్ దొరకడం లేదు.. నిత్యవసర ధరలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. ప్రజలందరి ఇబ్బందులు తొలగిపోవాలని ప్రార్థించాలని సూచించారు. మళ్లీ అందరికీ మంచి రోజులు రావాలని కోరుకుందామని పేర్కొన్నారు.

# 'కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి'.. ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ

ఢిల్లీ: బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ కు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ విజ్ఞప్తి చేస్తున్నట్టు పేర్కొన్నారు. భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారని రాహుల్‌గాంధీ తన లేఖలో కొనియాడారు. ఉద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు. బహుజనుల ఓటు, గళం, ప్రాతినిధ్యం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారని, ఈ దేశం అందరిదీ అని చాటిచెప్పారని వివరించారు. ఆయన కృషివల్లే ఎందరో అణగారిన వర్గాల ప్రజలు రాజకీయాలను న్యాయం, సమానత్వం సాధించే మార్గంగా చూడటం ప్రారంభించారని లేఖలో రాశారు. ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించిందని, ఆ హామీలను సమాజంలో అట్టడుగున ఉన్నవారికి అందించేందుకు కాన్షీరామ్ తన జీవితాన్ని అంకితం చేశారని రాహుల్ కీర్తించారు. ఇటీవల లక్నోలో జరిగిన 'సామాజిక్ పరివర్తన్ దివస్' కార్యక్రమంలోనూ ఈ డిమాండ్‌కు బలమైన మద్దతు లభించిందని ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారు. 2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. రాహుల్ ఈ అంశాన్ని లేవనెత్తడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవమని రాహుల్‌గాంధీ ప్రధానికి రాసిన లేఖలో అభిప్రాయపడ్డారు. ఆయనను సాధికారతకు చిహ్నంగా భావించే కోట్లాది మంది ఆకాంక్షలను నెరవేర్చినట్టు అవుతుందని రాహుల్ తన లేఖను ముగించారు. అయితే, రాహుల్ డిమాండ్‌పై బీఎస్పీ అధినేత్రి మాయావతి విమర్శలు గుప్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి దళిత ఐకాన్‌ల గుర్తింపు విషయంలో కాంగ్రెస్ పార్టీ గత చరిత్రను ఆమె నిలదీశారు.

# నెతన్యాహును వెంటాడి చంపుతాం

మొదటి పేజీ తరువాయి

నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది. సోషల్ మీడియాలో ఈ మేరకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. చిన్నారులను పొట్టనపెట్టుకున్న ఆయనను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా ఘర్షణలు మొదలై ఇప్పటికే రెండు వారాలు గడిచిపోయాయి. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కొన్ని రోజులుగా బహిరంగ ప్రదేశాల్లో కనిపించకపోవడంతో ఆయన ఆచూకీ విషయంలో రకరకాల వదంతులు వ్యాపించాయి. ఈ క్రమంలో ఇటీవల నెతన్యాహు పత్రికా సమావేశానికి సంబంధించిన వీడియో విడుదల కావడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. వీడియోలో నెతన్యాహు చేతికి ఏకంగా ఆరు వేళ్లు ఉండటం గమనించిన కొందరు అది ఏఐతో చేసిన వీడియో అని కామెంట్ చేశారు. ఈ క్రమంలో అమెరికా రాజకీయాల విశ్లేషకురాలు కాండిస్ ఓవెన్స్ కూడా నెతన్యాహు ఎక్కడ? అని ప్రశ్నించడం మరింత కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం కూడా స్పందించింది. ప్రధాని క్షేమంగా ఉన్నారని ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. నెట్టింట ప్రచారంలో ఉన్న వదంతులను కొట్టిపారేసింది. ఇక నెతన్యాహు తనయుడు కూడా కొన్ని రోజులుగా కనిపించట్లేదన్న వార్త కూడా ప్రస్తుతం కలకలం రేపుతోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన మార్చి 9 నుంచి ఎలాంటి పోస్టులు పెట్టకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక ఈ యుద్ధంలో ఇప్పటివరకూ దాదాపు 2 వేల మంది మరణించగా వారిలో అధిక శాతం మంది ఇరాన్ పౌరులేనని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ... టీడీపీపై షర్మిల ఫైర్

మొదటి పేజీ తరువాయి

అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు చేయడం దారుణం. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా? డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా, ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారు?" అని ప్రశ్నించారు. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా? అని షర్మిల నిలదీశారు. ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. డ్రగ్స్‌పై నిజంగానే కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలనుకుంటే, ముందుగా తమ సొంత పార్టీ ఎంపీపై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని షర్మిల సవాల్ విసిరారు.

# ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!

అమరావతి: మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలను చాలా సీరియస్‌గా తీసుకున్న ఆయన, పార్టీ కార్యకలాపాలకు తక్షణమే దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌ను ఆదేశించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు.. పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు. వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

# డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు- కాకాణి గోవర్ధన్ రెడ్డి

అమరావతి: డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారని, డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో జరిగిన వీకెండ్ పార్టీలో డ్రగ్స్ కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలో పుట్టా మహేశ్ డ్రగ్స్ తీసుకున్నట్లు ఈగిల్ ఫోర్స్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఈ ఘటన ఏపీ రాజకీయాల్లో పెద్ద దుమారం రేపింది. ఈ నేపథ్యంలో కాకాణి మాట్లాడుతూ, "చంద్రబాబు బ్రాండ్ అంటేనే డ్రగ్స్ బ్రాండ్" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనతో వైసీపీ నేతలు టీడీపీని 'డ్రగ్స్ పార్టీ'గా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ డ్రగ్స్ కేసుపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఇదే ఫామ్‌హౌస్‌లో కాల్పులు జరిపిన వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం పుట్టా మహేశ్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ.. రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా - అమిత్ షా ఆగ్రహం



ఢిల్లీ: ప్రధాని మోదీని, బీజేపీని వ్యతిరేకించే క్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశాన్ని అపఖ్యాతి పాలు చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఇటీవల రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా అని ప్రశ్నించారు. రాహుల్ చర్యలను ఏ భారతీయుడూ సమర్థించడని అన్నారు . ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్న హోంమంత్రి అమిత్ షా ఆ రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి సంబంధించి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు. 'గత పదిహేనేళ్ల పాలనలో కాంగ్రెస్ అస్సాం వైద్యారోగ్య బడ్జెట్ నుంచి రూ.150 కోట్లు కాజేసింది. ఆ పార్టీ కేవలం తమ కుటుంబాల పాలన కోసమే పని చేసింది. ఆ సమయంలో రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది' అని అమిత్ షా విమర్శించారు. అస్సాం రాష్ట్రంలోని వైద్య సదుపాయాలను గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల స్థాయికి తీసుకురావడానికి సీఎం హిమంత బిశ్వశర్మ ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు (దీజీ జం జశీఅస్త్రతీవంం ఽవమీఫవ). రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కాగా, త్వరలో అస్సాం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో హోం మంత్రి అమిత్ షా తరచుగా పర్యటనలు చేస్తున్నారు.

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం... - కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

మొదటి పేజీ తరువాయి



డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

# ఏపీలో నేటి నుండి "రైతన్న మీ కోసం".. చంద్రబాబు ఆదేశం!

మొదటి పేజీ తరువాయి



రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాలు

ప్రతి జిల్లాలోను రైతు సేవా కేంద్రం పరిధిలో వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది, సహకార నీటి సంఘాల సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపడతారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంగా ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా రూ.2677 కోట్ల ఆర్థిక సహాయం అందించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

రైతాంగ సంక్షేమానికి ఏపీ సర్కార్ పెద్దపీట

రైతాంగం సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పంటకాలువల్లో పూడిక తొలగింపు పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కాలువలను శుభ్రం చేయించినట్లు పేర్కొన్నారు. దీంతో సాగునీటి సరఫరా మెరుగుపడిందని అన్నారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త



హైదరాబాద్: తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ నెల 22వ తేదీన రైతు భరోసా మొదటి విడత నిధుల విడుదల చేయనుంది. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో నిధులు విడుదల చేయనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ నిధుల్ని మొత్తం మూడు విడతల్లో విడుదల చేయనున్నారు . తొలి విడతగా రూ. 3, 590 కోట్ల నిధులు విడుదల చేయనుండగా, రెండో విడతగా రూ. 2, 650 కోట్ల నిధులు విడుదల చేయనున్నారు. ఈ నెల 22వ తేదీన తొలి విడత, ఆపై 20 రోజుల తర్వాత రెండో విడత నిధులు విడుదల చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. మొత్తం మూడు విడతల్లో రూ. 9 వేల కోట్ల నిధులను విడుదల చేయనున్నారు.

డైలమాకు తెర..!

గత యాసంగిలో రైతు భరోసా పెట్టుబడి సాయం ముందుగానే రైతుల ఖాతాల్లో ఎకరానికి 6 వేల చొప్పున జమ చేసిన విషయం తెలిసిందే. కానీ ప్రస్తుత యాసంగిలో రైతు భరోసా ఇంకా రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తమైంది. చెందుతున్నారు. ఈ యాసంగి రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ చేస్తుందో చేయదో అన్న ఆందోళనలో ఉన్న సమయంలో ప్రభుత్వం శుభవార్త చెప్పడంతో రైతుల డైలమాకు తెరపడింది. ప్రస్తుత యాసంగి సీజన్ జిల్లా వ్యాప్తంగా 5,16,327 ఎకరాల్లో వరితో పాటు వివిధ పంటలు సాగయ్యాయి. వరి సుమారు 5 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. పెట్టుబడుల సమయంలో రైతుభరోసా అందక రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చింది. పొలాలు దున్నకం, విత్తనాలు, ఎరువుల కొనుగోలు, వరి నాట్ల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెట్టుబడి కోసం అధిక వడ్డీకి అప్పులు తీసుకుని యాసంగి సాగును పూర్తి చేశారు. రైతు భరోసా వస్తుందనే ఆశతో అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. తాజాగా రైతు భరోసా నిధులపై ప్రభుత్వ ప్రకటనతో రైతులకు ఊరట లభించింది.

# గ్యాస్ వినియోగదారులకు బిగ్ షాక్.. కేంద్రం కొత్త ఆదేశాలు



న్యూఢిల్లీ: ఎల్‌పీజీ,పీఎన్‌జీ గ్యాస్ వినియోగదారులకు కేంద్రం బిగ్ షాక్ ఇచ్చింది. వినియోగదారుల వద్ద ఒక గ్యాస్ కనెక్షన్ మాత్రమే ఉండాలని సూచించింది. రెండో గ్యాస్ కనెక్షన్ ఉంటే వెంటనే తిరిగి ఇచ్చేయాలని తెలిపింది. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రపంచ దేశాల్లో గ్యాస్, చమురు,ఎరువుల రంగాలను తీవ్ర సంక్షోభానికి గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో పలు దేశాలు సంక్షోభాన్ని తగ్గించేలా ఆయా రంగాల్లో కఠిన నిబంధనలు అమలు చేస్తున్నాయి. తాజాగా భారత్ సైతం ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్‌ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. గ్యాస్ వినియోగదారులు ఏదైనా ఒక గ్యాస్ కనెక్షన్ వినియోగించుకోవాలి. రెండో గ్యాస్ కనెక్షన్ ఉంటే వెంటనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలకు సమాచారం ఇవ్వాలని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఎల్‌పీజీ నియమాలలో మార్పులు చేసింది. ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. పైప్డ్ నేచురల్ గ్యాస్ పాటు లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు ఎల్‌పీజీ కనెక్షన్‌ను తిరిగి సంబంధిత ఏజెన్సీలకు ఇచ్చేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయం ఇంధన వినియోగంలో పారదర్శకతను పెంచడమే కాకుండా, సబ్సిడీ దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా తీసుకున్నట్లు అధికారిక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక గృహాలు పీఎన్‌జీ కనెక్షన్‌తో పాటు ఎల్‌పీజీ కనెక్షన్‌ను కూడా కలిగి ఉన్నాయి. ఇది వినియోగదారులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ, సబ్సిడీ లబ్ధి విషయంలో గందరగోళం, దుర్వినియోగం జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఒక గృహానికి ఒకే ఇంధన కనెక్షన్ అనే విధానాన్ని కఠినంగా అమలు చేయాలని నిర్ణయించింది. పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్ ఉన్న గృహాలు వెంటనే ఎల్‌పీజీ కనెక్షన్‌ను సమర్పించాలి. ఈ ప్రక్రియను ఆలస్యం చేయకుండా సంబంధిత గ్యాస్ కంపెనీలకు సమాచారం ఇవ్వాలి. ఇకపై సబ్సిడీ లబ్ధి ఒకే కనెక్షన్‌కు మాత్రమే వర్తిస్తుంది. ఈ నిర్ణయం వల్ల వినియోగదారులకు కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్నవారు ఇకపై ఎల్‌పీజీ సబ్సిడీ పొందలేరు. ఎల్‌పీజీ కనెక్షన్‌ను సమర్పించిన తర్వాత పీఎన్‌జీ ద్వారా గ్యాస్ నిరంతర సరఫరా కొనసాగుతుంది. ఇంధన వినియోగంలో పారదర్శకత పెరుగుతుంది. అక్రమ గ్యాస్ కనెక్షన్లు తగ్గనున్నాయి. ఈ నిర్ణయంపై గ్యాస్ వినియోగదారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు పీఎన్‌జీ కనెక్షన్ ఉన్నవారు ఎల్‌పీజీ అవసరం లేదని భావిస్తున్నారు. అయితే అత్యవసర పరిస్థితుల్లో ఎల్‌పీజీ సౌకర్యం లేకపోవడం ఇబ్బందికరమవుతుందని మరికొందరు అంటున్నారు. కాగా, పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ , అలాగే పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డ్ ద్వారా విడుదలైన గణాంకాల ఆధారంగా దేశంలో లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ కనెక్షన్ 33.2కోట్ల మందికి.. పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్1.36కోట్ల మంది వినియోగిస్తున్నారు.


# విదేశాల్లో ఉన్న సొంత పౌరుల రక్షణలో భారత్ మేటి... అంతర్జాతీయ మీడియా ప్రశంసలు

న్యూఢిల్లీ: ప్రపంచంలోని ఏ మూలన సంక్షోభం తలెత్తినా, యుద్ధ మేఘాలు కమ్ముకున్నా... అక్కడ చిక్కుకుపోయిన తమ పౌరులను కాపాడుకోవడంలో భారత్ అత్యంత చురుగ్గా, వేగంగా స్పందించే దేశంగా ముందు వరుసలో నిలుస్తోందని ఓ తాజా నివేదిక ప్రశంసించింది. ఈ విషయంలో భారత ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత, సమన్వయంతో కూడిన భారీ తరలింపు చర్యలు ప్రపంచవ్యాప్తంగా దేశ కీర్తిని పెంచుతున్నాయని 'టైమ్స్ కువైట్' తన కథనంలో పేర్కొంది. కేవలం తమ పౌరులనే కాకుండా, అత్యవసర సమయాల్లో విదేశీయులను సైతం సురక్షితంగా తరలించి భారత్ తన మానవతా దృక్పథాన్ని, అంతర్జాతీయ సంఘీభావాన్ని చాటుకుంటోందని ఆ నివేదిక కొనియాడింది. వేగవంతమైన దౌత్యపరమైన చర్చలు, ప్రభుత్వ ఏజెన్సీల మధ్య అద్భుతమైన సమన్వయం, సమర్థవంతమైన సైనిక లాజిస్టిక్స్‌తో వేలాది మంది భారతీయులను ప్రమాదకర పరిస్థితుల నుంచి సురక్షితంగా స్వదేశానికి చేర్చగలిగిందని వెల్లడించింది. ఇటీవలి కాలంలో చేపట్టిన ఆపరేషన్ రాహత్, ఆపరేషన్ సంకట్ మోచన్, ఆపరేషన్ గంగ, ఆపరేషన్ కావేరి వంటివి ఇందుకు నిదర్శనమని నివేదిక వివరించింది. 2025 మధ్యలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు, భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సింధు' పేరుతో తమ పౌరులను సురక్షితంగా తరలించింది. సంక్షోభ ప్రాంతంలోని వారిని ముందుగా పొరుగున ఉన్న అర్మేనియాకు తరలించి, అక్కడి నుంచి ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తీసుకొచ్చారు. ఈ తరలింపు ప్రక్రియ చాలా సాఫీగా, చక్కటి ప్రణాళికతో జరిగిందని, ప్రయాణ ఏర్పాట్లు చేసేంత వరకు సౌకర్యవంతమైన వసతి కల్పించారని స్వదేశానికి తిరిగి వచ్చిన వారు తెలిపినట్లు నివేదికలో పేర్కొన్నారు. భారత రాయబార కార్యాలయం అందించిన సహాయం చూసి తాను ఆశ్చర్యపోయానని కశ్మీర్‌కు చెందిన సెహ్రిష్ రఫీక్ చెప్పినట్లు టైమ్స్ కువైట్ ఉటంకించింది. 'మా కోసం రాయబార కార్యాలయం ఇంతలా శ్రమిస్తుందని నేను మొదట నమ్మలేకపోయాను. కశ్మీరీలు అందరూ భారత ప్రభుత్వానికి నిజంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు' అని ఆమె అన్నారు. ఈ ఆపరేషన్ ఎంతో సహాయకారిగా ఉందని, తమ భద్రతకు భరోసా ఇచ్చిన ఎంబసీకి పుల్వామాకు చెందిన మీర్ మహ్మద్ ముషారఫ్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో భారత్ 'ఆపరేషన్ గంగ'ను ప్రారంభించి రికార్డు స్థాయిలో తరలింపు చేపట్టింది. ఈ ఆపరేషన్ ద్వారా 23,000 మందికి పైగా భారత పౌరులతో పాటు 18 దేశాలకు చెందిన 147 మంది విదేశీయులను కూడా సురక్షితంగా తరలించింది. పౌరులను మొదట పోలాండ్, రొమేనియా, హంగరీ, స్లోవేకియా, మోల్డోవా వంటి పొరుగు దేశాలకు చేర్చి, అక్కడి నుంచి ప్రత్యేక పౌర, సైనిక విమానాల్లో భారత్‌కు తీసుకొచ్చారు.

అదే మా ప్రథమ ప్రాధాన్యత: భారత విదేశాంగ శాఖ

"విదేశాల్లోని భారత పౌరుల భద్రత, శ్రేయస్సే మా ప్రథమ ప్రాధాన్యత. వారిపై ప్రతికూల ప్రభావం చూపే పరిణామాలను మేము ఉపేక్షించలేము" అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. గతంలో అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతల సమయంలోనూ భారత ప్రభుత్వం అక్కడి పరిణామాలను నిశితంగా గమనిస్తూ, పౌరుల తరలింపునకు అన్ని మార్గాలను అన్వేషించింది. స్వదేశానికి తిరిగి రావాలనుకునే వారి కోసం విమాన ఛార్జీలను స్థిరంగా, అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంది. ఈ నిరంతర ప్రయత్నాలు, మానవతావాదంతో కూడిన స్పందన... బాధ్యతాయుతమైన ప్రపంచ శక్తిగా భారత్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే.. హడావుడిగా ట్రాక్టర్లు, ల్యాప్టాప్లు అందజేత పాల్గొన్న సీఎం రంగసామి, అశోక్, మల్లాడి.



యానాం, మహి న్యూస్, మార్చి. 15.:పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల షెడ్యూలును సాయంత్రం 4గంటలకు విడుదల చేస్తామని భారత ఎన్నికలకమీషన్ ప్రకటన విడుదల చేయడంతో ఆదివారం స్థానిక బాలయోగి స్టేడియం వద్ద లబ్దిదారులకు వివిధ సంక్షేమపథకాలకు సంబంధించి ఉపకరణాలను మధ్యాహ్నం 2 గంటలకు హడావుడిగా ఎన్నికల షెడ్యూలు ప్రకటనకు ముందే పంపిణీ చేసారు.స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఎం రంగసామి, ఎమ్మెల్యేఅశోక్, పుదుచ్చేరి ప్రభుత్వఢీల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు చేతుల మీదుగా రైతులకు రూ.7 లక్షలు విలువచేసే 8 ట్రాక్టర్లు, రూ. లక్షా 20 వేలు విలువచేసే పవర్ టిల్లర్స్, కొబ్బరి, అపరాలు, పశుగ్రాసం కు రైతులకు రూ. 19 లక్షల ఇన్పుంటివ్ను అందజేశారు. అదేవిధంగా మత్స్యకారులకు, ఆక్వారైతులుకు సైతం ఆర్థికసహాయం చెక్కులను, విద్యార్థులకు ఉచిత ల్యాప్టాప్లను అందజేశారు. రజకులకు ఇస్త్రీపెట్టెలు, తోపుడుబళ్లు, నాయిబ్రాహ్మణులకు వాయిద్యపరికరాలును అందజేశారు. నాయకులెవరూ ప్రసంగాలు చేయకుండానే కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి జోగిరాజు, ఫిషరీస్అధికారి గొంతియ్య తదితరులు పాల్గొన్నారు.।



## ఎన్నికల షెడ్యూల్ విడుదలతో.. యానాంలో ఎన్నికల కోలాహలం ఏప్రిల్ 9న పోలింగ్, మే 4న కౌటింగ్ ప్రచారానికి కేవలం 24 రోజుల వ్యవధి

యానాం, మహి న్యూస్, మార్చి 15.:ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో యానాంలో ఎన్నికల కోలాహలం చోటుచేసుకుంది. పుదుచ్చేరి అసెంబ్లీ పరిధిలో గల యానాం శాసనసభానియోజకవర్గంకు ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. అదేవిధంగా కౌటింగ్ మే 4న జరుగతుందని ఎన్నికల కమీషన్ షెడ్యూల్లో పేర్కొన్నారు. పుదుచ్చేరిలో మొత్తం 30 అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఈనెల 16న గెజిట్ నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణకు ఈనెల 23వ తేదీ చివరితేదీ గాప్రకటించారు. 24న నామినేషన్ల పరిశీలన, 26న నామినేషన్ల ఉపసంహరణ, ఏప్రిల్ 9న పోలింగ్, మే 4న కౌటింగ్ జరుగుతుందని మే 6 కంటే ముందే ఎన్నికల ప్రక్రియను ముగిస్తామని పుదుచ్చేరి ఎన్నికల కమీషన్ పేర్కొంది. నామినేషన్ల ప్రక్రియ, కౌటింగ్ ప్రక్రియకు , ప్రచారానికి కేవలం 24 రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో నాయకుల్లో టెన్షన్ మొదలైంది. యానాంలో ఓటర్లు...37,664 మంది... ఈ ఏడాది ఫిబ్రవరి 14నకు యానాం నియోజకవర్గ ఓటర్లు 37,664 మంది ఉండగా అందులో పురుష ఓటర్లు 18,319 మంది, మహిళా ఓటర్లు 19, 345 మంది ఉన్నారు. వీరంతా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.

## కడప నగర కమిషనర్ రాకేశ్ చంద్ర ఆకస్మిక తనిఖీ..



కడప మహి న్యూస్ మార్చి 15: కడప నగరపాలక సంస్థ నగర కమిషనర్ రాకేష్ చంద్ర అర్ధరాత్రి 2:30 గంటల సమయంలో అకస్మిక పర్యటన నిర్వహించారు. డ్రైవర్లను అడిగి వారు ప్రతిరోజూ ఎన్ని గంటలు పని చేస్తున్నారో, అలాగే ఏ ఏ రోడ్లలో స్వీపింగ్ నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. ప్రతిరోజూ మీకు కేటాయించిన రోడ్లను తప్పనిసరిగా శుభ్రపరచాలని సూచించారు. ఏ విధమైన నిర్లక్ష్యం ఉన్నా తప్పక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వీపింగ్ మెషిన్ వాహనాల్లో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించి వాటి వివరాలను నమోదు చేశారు.- ఆ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని కూడా తెలిపారు.



## రోడ్డు ప్రమాదం యువకుడు మృతి



కడప మార్చి 15 మహి న్యూస్ బ్యూరో: వల్లూరు మండల పరిధిలోని కొప్పోలి బస్టాండ్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చందడం జరిగింది ఈ ఘటన కు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి కడప తాడిపత్రి జాతీయ రహదారిలో కొప్పోలి బస్టాండ్ వద్ద ద్విచక్ర వాహనం రోడ్డు దాటుకుండగా కారు వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.. ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు, గాయపడ్డ వ్యక్తిని స్థానికులు వెంటనే 108 లో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.. అయితే ఆ వ్యక్తి మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.. మృతుడు కొప్పోలి గ్రామానికి చెందిన బాలాజీ(26)గాగుర్తించారు..విషయం సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అన్ని కొనాల విచారణ చేస్తున్నారు


## తిరుపతిలో బస్సులపై రవాణా శాఖ ప్రత్యేక తనఖీలు




తిరుపతి మహి న్యూస్ మార్చి 15.: తిరుపతిలో కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. పన్నులు చెల్లించని రెండు టూరిస్ట్ బస్సులపై రూ. 4.30 లక్షల జరిమానా విధించారు. నాగాలాండ్ రాష్ట్ర రిజిస్ట్రేషన్ కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సుపై రూ. 3,60,000 జరిమానా విధించారు. తెలంగాణ టూరిస్ట్ బస్సుపై రూ. 70,000 జరిమానా విధించారు. మోటారు వాహనాల చట్టాన్ని ఉల్లంఘిస్తూ పన్నులు చెల్లించకుండా నడిచే వాహనాలపై రవాణా శాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది. రహదారి భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి.



## పులకించిన సప్తగిరి సంకీర్తనల గోష్టి గానంతో...



తిరుమల మహి న్యూస్ మార్చి 15.: తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో ఆదివారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఊంజల్ సేవలో నిర్వహించిన సప్తగిరి సంకీర్తనల గోష్టిగానంతో సప్తగిరులు పులకించాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అహోబిల మఠం 46వ మఠాధిపతి శ్రీమాన్ శ్రీవణ్ శఠగోప శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామిజీ అనుగ్రహభాషణం చేశారు.





అన్నమయ్యకు, వారి ఆచార్యపీఠమైన అహోబిల మఠానికి ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి స్వామీజీని శాలువాతో సత్కరించి ఆ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ అన్నమాచార్యుల వారి వర్ధంతిని టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆలపించిన వివిధ సంకీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

# కచ్చపిలో సాహితీ వసంతం ఘనంగా ఉగాది సంబరాలు..

తిరుపతి ,మహి న్యూస్,మార్చి 15 :తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో విశ్వశ్రీ సాహితీ సమాఖ్య మరియు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ పరాభవనామ ఉగాది సంబరాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సామాజిక సేవకుడు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆయనను ప్రముఖులు ఘనంగా సత్కరించారు. సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి నిత్యానంద రావు ముఖ్య అతిథిగా హాజరై 'వసంత వీచిక' కథల సంకలనాన్ని ఆవిష్కరించారు.



### సాహిత్యమే సంస్కృతికి వారధి

కార్యక్రమంలో తెలుగు వర్సిటీ ఉపకులపతి నిత్యానంద రావు మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతిని భావితరాలకు అందించడంలో



సాహిత్య సంస్థల కృషి వెలకట్టలేనిదని అన్నారు. ఉగాది పండుగ కేవలం పచ్చడికే పరిమితం కాదని, అది మన జీవన తత్వాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. విశ్వశ్రీ సాహితీ సమాఖ్య అధ్యక్షులు గార్లపాటి దామోదర నాయుడు రచించిన కథల సంకలనాన్ని ఆయన అభినందించారు.

### సేవకు నిదర్శనం.. రమేష్ నాథ్ జీవితం

తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల తన జీవితాన్ని సమాజ హితం కోసం అంకితం చేశారని కొనియాడారు. 75 ఏళ్ల అనుభవాల నిధిని సేవా కార్యక్రమాలకు మళ్లించడం అభినందనీయమని, ఆయన జీవితం ఒక స్ఫూర్తి గ్రంథమని ప్రశంసించారు.

### రచయితలకు పురస్కారాల పంట

సాహిత్య ప్రోత్సాహంలో భాగంగా నిర్వహించిన కథల పోటీలకు అనూహ్య స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 175 కథల్లో ఎంపిక చేసిన ఉత్తమ కథలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఈ సందర్భంగా సన్మానించారు.

### ముగిసిన సాంస్కృతిక వేడుకలు

కార్యక్రమం చివరలో ప్రముఖ గాయకుడు శేఖర్ బృందం నిర్వహించిన గానకచేరీ సభికులను అలరించింది. ఈ కార్యక్రమంలో తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ దగ్గుబాటి శ్రీహరి రావు, పంచ సహస్రావధాని మేడసాని మోహన్, అమర రాజ ఆసుపత్రి అధినాయకురాలు గౌరినేని రమ, దుర్గా ప్రసాద్, కూరపాటి సుధాకర్ చౌదరి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# జిల్లాలో అక్షర ఆంధ్ర ఫైనల్ పరీక్ష విజయవంతం 99% అభ్యాసకులు పరీక్షకు హాజరు



వయోజన విద్యాశాఖ ఉసంచాలకులు ఎస్ మహమ్మద్ ఆజాద్

చిత్తూరు, మహి న్యూస్ మార్చి 15:జిల్లాలో అక్షర ఆంధ్ర ఫైనల్ పరీక్ష విజయవంతం - 99% అభ్యాసకులు పరీక్షకు హాజరు అయినారనివయోజన విద్యాశాఖ ఉసంచాలకులు ఎస్ మహమ్మద్ ఆజాద్ తెలిపారు. పెనుమూరు మండలం కలవగుంట మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అక్షర ఆంధ్ర పరీక్ష కేంద్రమును ఆయన ఆదివారం పరిశీలించారు . ఈ సందర్భంగా వయోజన విద్యాశాఖ డిడి మాట్లాడకు అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకున్న మంది అభ్యాసకులకు తేదీ 15 -3 -2026 ఆదివారం ఉదయం 10: 00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లాలోని అన్ని మండలములలో పరీక్ష నిర్వహించడం జరిగినది. అభ్యాసకులు వారికి అనుకూలమైన సమయంలో వచ్చి రెండు గంటలపాటు పరీక్ష వ్రాయడం జరిగినది .ఈ పరీక్షకు సంబంధించి జిల్లా టార్గెట్ 65,185 అభ్యాసకులను నిర్ణయించడం అయినది . పరీక్ష నిర్వహణకు గాను జిల్లావ్యాప్తంగా 1583 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినది . ఈ 1583 పరీక్ష కేంద్రాలలో 1583 మంది అంగన్వాడీ టీచర్లను మరియు స్థానికంగా ఉన్న ఇతరులను ఇన్విజిలేటర్లుగా నియమించడం జరిగినది .వి.వో.ఏలు ,వాలంటరీ టీచర్లు, సీసీలు , సంఘమిత్రలు ,ఆర్పీలు మొదలగువారు అభ్యాసకులను పరీక్ష కేంద్రం వద్దకు హాజరు పరచడం జరిగినది . పరీక్ష మూడు విభాగాలలో నిర్వహించడమైనది . వ్రాయడం 50 మార్కులకు , చదవడం 50 మార్కులకు , గణిత పరిజ్ఞానం 50 మార్కులకు . మొత్తం పరీక్ష 150 మార్కులకు నిర్వహించడమైనది . అభ్యాసకులు వారికి అనుకూలమైన రెండు గంటలు పరీక్ష వ్రాయడం జరిగినది . ప్రతి విభాగంలో పాస్ మార్కులు 17గా నిర్ణయించడం అయినది . ఏదైనా విభాగంలో 17 మార్కుల కన్నా తక్కువగా వచ్చినట్లయితే 5 గ్రేస్ మార్కులను కలపవచ్చు . అంగన్వాడి టీచర్లు మరియు ఇతర ఇన్విజిలేటర్లు పరీక్ష పత్రాలను మూల్యాంకనం చేసిన తర్వాత మార్కులను అవార్డు లిస్టులో వేసి అవార్డు లిస్టును వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లకు ఇవ్వవలసి ఉంటుంది . వెల్ఫేర్ అసిస్టెంట్లు అవార్డు లిస్టును చూసి అభ్యాసకుల మార్కులను మరియు హాజరును అక్షర ఆంధ్ర యాప్ లో అప్లోడ్ చేయవలెను . వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు ప్రశ్న జవాబు పత్రములను మరియు అవార్డు లిస్టులను ఏపీఎంలు మరియు సిఎంఎంల ద్వారా ఉపసంచాలకులు వయోజన విద్య కార్యాలయానికి చేర్చవలెను . ఆదివారం జరిగిన అక్షర ఆంధ్ర పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 64,560 మంది అభ్యాసములు హాజరవడం (99%) జరిగినది . పరీక్షా కేంద్రములను ఉపసంచాలకులతోపాటు పర్యవేక్షకులు జయప్రకాశ్ రెడ్డి , డి ఆర్ డి ఏ , ఏపీఎం చిరంజీవి తదితరులు పరిశీలించడం జరిగినది

# పంచాయతీల బలోపేతానికి చర్యలేవి?



చారిత్రకంగా భారతదేశంలో మొట్టమొదట చోళుల పరిపాలన వ్యవస్థ 'స్వయం పరిపాలన'కు నాంది పలికింది. స్వాతంత్ర్య అనంతరం మన దేశంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా స్థానిక స్వపరిపాలన కోసం మూడంచెల 'పంచాయతీరాజ్ వ్యవస్థ'ను ఏర్పాటు చేయడం జరిగినది. ఇది కిందిస్థాయి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన మైలురాయిగా చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకుంది. అదే విధంగా స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష వేదికగా నిలిచింది. భారత దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే.. గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని ఆకాంక్షిస్తూ భారత ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 1952లో సామాజిక అభివృద్ధి కార్యక్రమాన్ని(సిడిపి) ప్రారంభించింది. తదుపరి జాతీయ విస్తరణ సేవ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజల క్రియాశీలక భాగస్వామ్యం లేకపోవడంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమం, జాతీయ విస్తరణ సేవాపథకం క్షేత్రస్థాయిలో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోయాయి. వీటి అమలు విధానాన్ని అధ్యయనం చేసి వాటిని మరింత పటిష్టం చేయడానికి అవసరమైన సూచనల కోసం భారత ప్రభుత్వం 1957లో బల్వంతరాయ్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ సూచించిన ప్రజాస్వామిక వికేంద్రీకరణ విధానమే నేటి మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థకు దారితీసింది. తదుపరి అనేక కమిటీల సిఫార్సుల మేరకు బలమైన మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం రాజస్థాన్ కాగా, రెండవది ఆంధ్రప్రదేశ్. ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో స్థానిక సంస్థల పరిపుష్టం చేయడానికి 73 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు. దీనిని 1993, ఏప్రిల్ 24 నుంచి అమలు చేయడం జరిగింది. భారత ప్రభుత్వం అధికారికంగా 2010 నుండి ప్రతి ఏటా ఈ రోజు 'జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం' గా నిర్వహించడం జరుగుతుంది. ఈ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగం 9వ భాగంలో పంచాయతీల పేరుతో ఒక కొత్త అధ్యయనం చేర్చి అధికరణ 243ఎ నుండి 243ఒ వరకు నిబంధనలు పొందుపరిచారు. అదే విధంగా రాజ్యాంగంలో 11 షెడ్యూల్ అదనంగా చేర్చి, పంచాయతీరాజ్ సంస్థలు నిర్వర్తించాల్సిన 29 విధులను కూడా పొందుపరచారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో40వ అధికరణం ఆచరణీయ కార్యక్రమానికి నిదర్శనంగా పంచాయితీ రాజ్ వ్యవస్థను పేర్కొనవచ్చు. 73వ రాజ్యాంగ సవరణ పంచాయతీ వ్యవస్థకు రాజ్యాంగపరమైన హెూదా కల్పించడం జరిగింది. దీనిని మొదట అమలుపరిచిన రాష్ట్రం మధ్యప్రదేశ్. గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో మండల పంచాయతీ, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వ్యవస్థ ఏర్పాటు చేయబడినది. వీటి సభ్యులందరూ ప్రజలచేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. పంచాయతీరాజ్ వ్యవస్థ మౌలిక విభాగం గ్రామం. గ్రామస్థాయిలో గ్రామసభలు రాష్ట్ర శాసనసభ నిర్దేశించిన విధంగా నిర్వహించబడతాయి. గ్రామసభలు గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించి ఆమోదిస్తాయి. గ్రామపంచాయతీ పౌరసరఫరాల కల్పన, మంచినీటి సరఫరా, పరిశుభ్రత, వీధిదీపాల నిర్వహణ, రోడ్లు, జననమరణాలు నమోదు, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం లాంటి అనేక అంశాలను నిర్వహించడం జరుగుతుంది. పంచాయతీ వ్యవస్థ ప్రజల వద్దకు పాలన తీసుకువెళ్లి ప్రజాసమస్యలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషించినా, క్షేత్ర స్థాయిలో అనేక వైఫల్యాలను చవిచూడడం జరుగుతున్నది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామసభలే నిర్వహించాలి. కానీ ఆచరణలో జరగడం లేదు. ఆర్థిక వనరుల కొరత స్థానిక సంస్థల స్ఫూర్తిని నీరుగారుస్తున్నాయి. మహిళలకు బలహీనవర్గాల వారికి చట్టపరంగా సముచిత ప్రాధాన్యత కల్పించినప్పటికీ ఆచరణలో ఆశించినమేరకు తమ ఉనికిని చాటుకోలేకపోతున్నారు. దీనికిగల కారణం తరతరాలుగా కొనసాగుతున్న సాంప్రదాయాలు, కుల వ్యవస్థ, పురుషాధిపత్యం అని పేర్కొనవచ్చు. పేదరికం, నిరక్షరాస్యత, రాజకీయ చైతన్యం లేకపోవడం వల్ల స్థానిక సంస్థల పనితీరుకు అడ్డంకిగా మారుతున్నాయి. పంచాయతీరాజ్ చట్టాన్ని అమలులో రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వడం వలన కూడా రాష్ట్రప్రభుత్వాలు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం, ఆర్థిక సంఘం సిఫార్సులను కూడా బేఖాతరు జరుగుతుంది. పంచాయతీరాజ్ వ్యవస్థలోని లోపాలను సవరించి మరిన్ని అధికారాలు ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలోని నూతన పంచాయతీ రాజ్ చట్టం 2018 రూపొందించడం జరిగింది. ఆచరణలో మాత్రం పటిష్టంగా ముందుకుపోవడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కూడా గత సంవత్సర కాలంనుంచి పంచాయతీ ఎలక్షన్లు జరగడం లేదు. దీంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు కూడా రాక పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతున్నది. 11వ షెడ్యూల్లో పొందుపరిచిన అంశాలను పూర్తిగా స్థానిక సంస్థలకు బదిలీ జరగకపోవడం వలన వాటి పనితీరు దెబ్బ తింటున్నది. గ్రామస్థాయిలో ప్రభుత్వం నెలకొల్పిన అనేక సంఘాలు, కమిటీలు సమాంతర వ్యవస్థలుగా మారి పంచాయతీలను బలహీనపరిస్తున్నాయి. ఈ మధ్య పంచాయతీ పాలకవర్గంలో రోజురోజుకు పెరిగిపోతున్న రాజకీయ జోక్యం వలన పాలకవర్గం ప్రభుత్వ ప్రతినిధులకు అనుచరులుగా మారి పంచాయతీల స్వతంత్రను దెబ్బ తీస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల పనితీరును బలోపేతం చేయడానికి కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిత్వ శాఖ పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా దేశంలో ప్రతి జిల్లాలో జిల్లా ప్రణాళిక కమిటీ ఏర్పాటు చేసి, పంచాయితీలకు అన్ని అధికారుల బదిలీ చేసి రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సహాయ నిధులను కేంద్రం మంజూరు చేయాలన్నది. పంచాయతీలకు పలు అంశాలపై పన్నులు విధించే అధికారం కల్పించాలని, ఇ - పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది. అదే విధంగా రెండో పరిపాలనా సంస్కరణల సంఘం కూడా అనేక సూచనలు చేసింది. ఇది స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ స్వయం ప్రతిపత్తి కల్పించడమే కాకుండా, స్థానిక సంస్థలకు జవాబుదారీగా ఉన్నాయి. వీటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా అమలు పరచి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. అప్పుడే గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుంది.

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
సోమవారం - 16 - మార్చి - 2026

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**ఈనెల 16వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం మరియు రెవెన్యూ క్లినిక్ నిర్వహణలి**

**– : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**– : జిల్లా కలెక్టర్ పి. రాజబాబు**



ఒంగోలు, మహి న్యూస్ మార్చి 15:- లిమీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.లిఅర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.లిఈనెల 16వ తేదీన సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రశాంత వాతావరణంలో అక్షరాంధ్ర పరీక్షలు

**అక్షరాంధ్ర పరీక్షకు 99.98 శాతం మంది హాజరు**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, మహి న్యూస్ మార్చి 15:- అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అభ్యాసకులకు నిర్వహిస్తున్న పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీ రాం నగర్ లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అభ్యాసకులకు నిర్వహిస్తున్న పరీక్షలో భాగంగా పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తూ అభ్యాసకులు పరీక్షలు బాగా రాస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న 1,62,235 మంది అభ్యాసకులుకు గాను 1,62,204 మంది పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. అక్షరాంధ్ర పరీక్షకు 99.98 శాతం మంది హాజరు అయ్యారన్నారు. ఇప్పటికే వారు రాసిన పేపర్లను సరిచేసి, మార్కులు నమోదు చేసి, యాప్‌లో అప్లోడ్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మెప్మా పిడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# సుంకరపాలెం గ్రామ కమిటీ కన్వీనర్ గా పలివెల రాము

పలువురు అభినందనలు





తాళ్లరేవు (మహి న్యూస్ ) మార్చి 15:సుంకరపాలెం వైఎస్సార్సీ గ్రామ కమిటీ కన్వీనర్గా పలివెల రామును ఏకగ్రీవంగా ఎంపికచేసారు. గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పార్టీ కోసం విశేష సేవలు అందిస్తున్న పలివెల రామును గ్రామ కమిటీ కన్వీనర్గా ఏకగ్రీవంగా ఎంపికచేసారు. ఈ సందర్భంగా రామును నాయకులు దుశ్శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. పార్టీని గ్రామస్థాయినుంచి అభివృద్ధి చేసేందుకు కృషిచేయాలని గోవిందకుమార్ కోరారు. ఈ సందర్భంగా రామును ముమ్మిడివరం నియోజకవర్గ వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, పార్టీ రాష్ట్ర నేత చింతలపాటి శ్రీనివాసరాజు, పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి, జడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, రాష్ట్ర నాయకులు కాశి లక్ష్మణస్వామి, వుంగరాల సంతోష్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు గుత్తుల శ్రీను, నాయకులు బొంతు సత్యన్నారాయణ, చింతాకుల శ్రీను, పెద్దిరెడ్డి శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరిలో ముగ్గురు గల్లంతు ఒకరుమృతి, ఇద్దరు సురక్షితం..



ముమ్మిడివరం( మహి న్యూస్ ) మార్చి 15. మరణించిన వ్యక్తి అంత్యక్రియల్లో పాల్గొన్న గ్రామస్తులు గోదావరిలో స్నానం చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. ఇద్దరు వ్యక్తులను స్థానికులు సురక్షితంగా రక్షించారు. ఒక వ్యక్తి మరణించారు. ముమ్మిడివరం మండలం అయినాపురంకు చెందిన ఒక వ్యక్తి మృతిచెందగా అతని మృతదేహాన్ని అంత్యక్రియల కొరకు అయినాపురం గోదావరిచెంతకు తీసుకువెళ్లారు. ఆదివారం అంత్యక్రియల అనంతరం గోదావరిలో స్నానమాచరిస్తూ ముగ్గురు గల్లంతుకాగా, ఇద్దరిని స్దానికులు రక్షించారు.మరొక యువకుడు మట్టపర్తి భానుప్రసాద్(20) మృతదేహం లభ్యమయింది.అంత్యక్రియలకు వెళ్లినవ్యక్తి మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ ఘటనపై ముమ్మిడివరం ఎస్సై డి. జ్వాలా సాగర్ ఘటనా స్థలంలో గాలింపు చర్యలు చేపట్టారు. యువకుడు మృతదేహాన్ని వెలికి తీయించారు. ఘటన స్థలంలో ఎస్సై తోపాటు టిడిపి జిల్లా అధ్యక్షులు గుత్తులు సాయి పర్యవేక్షించారు.



# గుత్తి కోట ఉత్సవాలు 2026



అనంతపూర్ మహి న్యూస్ మార్చి 15.:అనంతపురం జిల్లా గుంతకల్లులో గుత్తి కోట ఉత్సవాలు 2026 జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం సాయంత్రం జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఫుట్ బాల్ గ్రౌండ్ లో వివిధ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ పాల్గొన్నారు. అనంతపురం శ్రీ నృత్య కళానిలయం గురు ఎస్ఎంటి సంధ్యమూర్తి టీం వారి శివపాదం, రాయలసీమ ఫోక్ డ్యాన్స్ ప్రదర్శనలు జరిగాయి. జబర్దస్త్ డా.శాంతికుమార్, రైజింగ్ రాజు మిమిక్రీ ప్రదర్శనలు అందరినీ ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.





# మీకోసం వెబ్ సైట్ లో అర్జీలు సమర్పించవచ్చు

## సోమవారం పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ లు



గుంటూరు, మహి న్యూస్ మార్చి 15 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో మాత్రమే కాకుండా "మీకోసం" వెబ్ సైట్ లోను ఆన్ లైన్ లో ప్రజలు అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ తో పాటు నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ లను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి సోమవారం పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ లను ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. రెవిన్యూ క్లినిక్ లలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, గుంటూరు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారులు గ్రామ స్థాయి రికార్డులతో హాజరు అవుతారని తెలిపారు. మండలాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అర్జీలను నేరుగా స్వీకరించి నమోదు చేయడంతో పాటు, సమస్యల స్వరూపాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అప్పటికప్పుడే పరిష్కారం చేయలేని సమస్యలను వారం రోజులలో పరిష్కారం చేయుటకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను డివిజనల్, మండల రెవిన్యూ అధికారులు సమర్పిస్తామని వివరించారు.

**రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు..**

**మీకోసం వెబ్ సైట్ లో ఆర్జీలు సమర్పించవచ్చు**

ప్రజలు తమ సమస్యలను మీకోసం వెబ్ సైట్ లోను అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు.

# ఉల్లాస్ అక్షర ఆంధ్రా పరీక్షలను తనిఖీ చేసిన కలెక్టర్

గుంటూరు, మహి న్యూస్ మార్చి 15 : ఉల్లాస్ అక్షర ఆంధ్రా పరీక్షలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదివారం తనిఖీ చేశారు. గుంటూరు పట్టణం కె.వి. పి కాలనీ దగ్గరలో గల లాల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో జరుగుతున్న పరీక్షలను తనిఖీ చేశారు. కేంద్రంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎండ వేడిమి కారణంగా అన్ని కేంద్రాల్లో తాగునీటి సదుపాయం ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చి పరీక్షలు రాయుటకు అనుగుణంగా తగు సూచనలు సలహాలు అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ పరీక్షలకు జిల్లాలో 90,426 మంది అభ్యర్థులు నమోదు అయ్యారు. జిల్లాలో 1485 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. అభ్యర్థులు తమకు అవకాశం ఉన్న సమయంలో వచ్చి పరీక్షలు రాసుకునే సదుపాయం ప్రభుత్వం కల్పించింది. పరీక్షను రెండు గంటల పాటు నిర్వహించడం జరుగుతుంది. ఈ పరీక్షలు 150 మార్కులకు ఉంటుంది, అందులో 50 మార్కులు చదవడానికి, 50 మార్కులు రాయడానికి, 50 మార్కులు అంకెల పరిజ్ఞానంపై ఉంటుంది. ఒక్కో విభాగంలో 17 మార్కులు సాధిస్తే ఉత్తీర్ణత పొందినట్లు భావిస్తారు.







**శత శాతం అక్షరాస్యత ధ్యేయం**

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో శత శాతం అక్షరాస్యత సాధించడం ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు అక్షరాస్యులు కావాలని తద్వారా కుటుంబాల్లో అక్షరాస్యత శాతం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ ఆంజనేయులును, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరంతర గ్యాస్ సరఫరా ప్రజలు ఆందోళన చెందవద్దు, బుకింగ్ చేసిన వారికీ ప్రాధాన్యత క్రమంలో డెలివరీ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

కాకినాడ మహి న్యూస్ మార్చి 15:జిల్లాలో గృహ అవసరాల కోసం, అలాగే విద్యార్థుల సంక్షేమ వసతి గృహాలు మరియు అత్యవసర సేవల కోసం ఎల్పీజీ సిలిండర్ల సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు.

కాకినాడ జిల్లాకు ఐఓసీ గ్యాస్ సిలిండర్లు విశాఖపట్నం నుండి, హిందుస్థాన్ పెట్రోలియం గ్యాస్ సిలిండర్లు తూర్పు గోదావరి జిల్లా గుమ్మల దొడ్డి, విశాఖపట్నం నుండి, బిపిసిఎల్ గ్యాస్ సిలిండర్లు కాకినాడ పోర్టు నందున్న బాట్లింగ్ ప్లాంట్ నుండి ప్రతిరోజూ సాధారణ స్థాయిలో సరఫరా అవుతున్నాయని తెలిపారు.వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా పంపిణీ జరుగుతోందని అన్నారు.ఈరోజు వరకు జిల్లాలో 75,862 వినియోగదారులు రీఫిల్ బుకింగ్స్ నమోదు చేసుకున్నారని, ఈరోజు 14,392 సిలిండర్ల డెలివరీ పూర్తయిందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న 61,470 వినియోగదారులకు 34 రోజుల్లో డెలివరీ పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. రీఫిల్ బుకింగ్లు సాధారణ స్థాయికంటే ఎక్కువగా నమోదవుతున్నాయని, సిలిండర్ల డెలివరీలు ఎఫ్ ఐ ఎఫ్ ఓ (ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ ) విధానంలో కొనసాగుతున్నాయని తెలిపారు.గ్యాస్ వినియోగదారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మి అవసరానికి మించి రీఫిల్ బుకింగ్లు చేయకుండా, అవసరం మేరకే సిలిండర్లు బుక్ చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.గ్యాస్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కంట్రోల్ రూమ్‌లో హెల్ప్‌లైన్ నెంబర్ 8886903611 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినియోగదారులు ఈ సేవను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. ఒకేసారి అధిక సంఖ్యలో రీఫిల్ బుకింగ్లు కావడం వల్ల కొన్నిసార్లు కాల్స్ కనెక్ట్ కాకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాంటి సందర్భాల్లో ఆయిల్ కంపెనీలు అందించిన నంబర్లకు ఔష్ఠ్రురాజూజూ ద్వారా సందేశం పంపడం, మిస్డ్ కాల్ ఇవ్వడం, అలాగే గ్రాష్ట్రశీఅవూవ, +శీశ్రీస్త్రశ్రీవ గ్ఖుఎ,గ్ఖువ్ఎ,"గామ్ఖిఓశీఅ్గఖుఎ వంటి ఖు× యాప్‌ల ద్వారా కూడా గ్యాస్ బుకింగ్ చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉందని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. ప్రస్తుతం మూడు ఆయిల్ కంపెనీలకు కలిపి 16,150 సిలిండర్లు స్టాక్‌లో అందుబాటులో ఉండగా, పెండింగ్‌లో ఉన్న రీఫిల్ బుకింగ్లు 61,470 ఉన్నాయని ఆయన తెలిపారు.జిల్లాలో గల గ్యాస్ ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ అదనపు సరఫరా కోసం చర్యలు చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. కాకినాడ జిల్లా పౌర సరఫరా అధికారి రుద్రరాజు సత్యనారాయణ రాజును ఆదేశించి, కంట్రోల్ రూమ్ ద్వారా స్వయంగా ప్రతి గ్యాస్ ఏజెన్సీతో మాట్లాడి వినియోగదారుల సమస్యలను తెలుసుకుని, వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



# నారా లోకేష్ ప్రత్యేకత. పాజిటివ్ పాలిటిక్స్!



అమరావతి మహి న్యూస్ మార్చి 15:రాజకీయాల్లో విలక్ష నేతగా నారా లోకేష్ కనిపిస్తున్నారు. ఎవరైనా అధికారంలో ఉన్నప్పుడు సమస్యలను ఎత్తి చూపేవారిని శత్రువులుగా చూస్తారు. వైసీపీ హాయంలో సమస్యలు చెప్పిన వాళ్లపై టీడీపీ ముద్ర వేసి వేధించారు. కానీఇక్కడ లోకేష్ భిన్నమైన మార్పు చూపిస్తున్నారు. సమస్యలను ప్రస్తావించడాన్ని ఓ సానుకూల విషయంగా చూసి వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కోణంలో మన్యంలో సమస్యలపై జాతీయ మీడియా కథనాలు వచ్చినా.. గుంటూరులో డ్రైనేజీ సమస్య గురించి ఓ మహిళ చెప్పినాడ ఉద్దేశపూర్వకంగా చేశారని తెలిసినా.. మధ్యాహ్నభోజనం అంశంపై ఓ వీడియోలో విద్యార్థుల ఆగ్రహం గురించి తెలిసినా..ఆయన చాలా పాజిటివ్ గా స్పందించారు. సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు.

**పాలకపక్ష దృక్పథాన్ని మార్చేస్తున్న లోకేష్**

సాధారణంగా అధికారంలో ఉన్నవారు తమ వైఫల్యాలను ఎత్తిచూపే వారిని రాజకీయ శత్రువులుగా చూస్తుంటారు. కానీ, ఇప్పుడు నారా లోకేష్ ఆ ధోరణిని పూర్తిగా మార్చేస్తున్నారు. తన వద్దకు వచ్చే విమర్శలను, సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులను ఆయన ఒక ఫీడ్‌బ్యాక్ గా స్వీకరిస్తున్నారు. సమస్య ఎక్కడ ఉన్నా, అది ఎవరు చెప్పినా.. దాని వెనుక రాజకీయం ఉందా లేదా అని చూడకుండా పరిష్కారం వైపే అడుగులు వేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా దేవునిచెరువు పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగ్గా లేదని విద్యార్థులు ఆహారాన్ని చెత్తబుట్టలో పోస్తున్న వీడియో వైరల్ అయ్యింది. దీనిపై లోకేష్ స్పందించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా ఇలాంటి ఘటనలు జరిగితే సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తారు, కానీ లోకేష్ మాత్రం నిస్సంకోచంగా క్షమాపణలు చెప్పారు. నా బిడ్డలకు నాణ్యమైన ఆహారం అందకపోవడం నా బాధ్యతారాహిత్యం అని పేర్కొంటూ వెంటనే సంబంధిత ఏజెన్సీని తొలగించి, హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేయించారు. ఒక మంత్రి స్థాయి వ్యక్తి బహిరంగంగా క్షమాపణలు చెప్పడం రాజకీయాల్లో అత్యంత అరుదైన విషయం.

**మన్యం నుంచి గుంటూరు దాకా**

జాతీయ మీడియాలో మన్యం ప్రాంత సమస్యల గురించి కథనాలు వచ్చినా, గుంటూరులో ఒక మహిళ తన దుకాణం ముందు డ్రైనేజీ సమస్య గురించి నిలదీసినా లోకేష్ ఏనాడూ సహనం కోల్పోలేదు. అది ఉద్దేశపూర్వకంగా చేసిన రాజకీయం అని అనిపించినా.. ఆయన మాత్రం చెప్పిన సమస్యలోని వాస్తవాన్ని గమనించి అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో రోడ్ల సౌకర్యం గురించి వచ్చిన కథనాలపై కూడా ఆయన సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవడం ఆయన కార్యదక్షతకు నిదర్శనం.

**నాగబాబు ప్రశంసలు**

లోకేష్ అనుసరిస్తున్న ఈ సరికొత్త పంథాను జనసేన నాయకుడు, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కూడా మనస్ఫూర్తిగా ప్రశంసించారు. విమర్శలను స్వీకరించి, వాటిని పరిష్కరించే విషయంలో లోకేష్ చూపిస్తున్న పరిణతి రాజకీయాల్లో గొప్ప మార్పుకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. నారా లోకేష్ ప్రదర్శిస్తున్న పాజిటివ్ యాటిట్యూడ్ ఏపీ రాజకీయాల్లో ఒక సరికొత్త సంస్కృతికి నాంది పలుకుతోంది. విమర్శించే వారు కూడా లోకేష్ స్పందన చూసి ఆయన అభిమానులుగా మారుతున్న పరిస్థితి కనిపిస్తోంది. సమస్యలను దాచిపెట్టడం కంటే, వాటిని అంగీకరించి సరిదిద్దడమే నిజమైన నాయకత్వ లక్షణమని లోకేష్ తన పనితీరుతో నిరూపిస్తున్నారు.

## యానం ను అభివృద్ధి చేసే వారికే ఎన్ఆర్ కాంగ్రెస్ సీటు: సిఎం రంగసామి మల్లాడే అభ్యర్థి అని ..నర్మగర్భ ప్రకటన ..



యానాం, మహి న్యూస్, మార్చి 15.:యానాం నియోజకవర్గ అభివృద్ధి ఎవరివల్ల సాధ్యమో వారికే ఎన్ఆర్కాంగ్రెస్ సీటు కేటాయి స్తామని ఆవిధంగా మల్లాడి కృష్ణారావు కే ఇస్తున్నట్లు నర్మగర్భంగా సీఎం రంగసామి ప్రకటించారు. ఆదివారం స్థానిక యానాం యర్రాగార్డెన్స్లో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఇంట జరిగిన మనుమరాలు జునైరా పుట్టినరోజు, మనుమడు కార్తీక్ వేదాంత్ బారసాల వేడుకలకు ఆయన హాజరయ్యి చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. యానం నియోజకవర్గ ఎన్ఆర్కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి నుంచి పోటీచేసే అభ్యర్థి గూర్చి ఉద్వేగ ప్రసంగం చేశారు. యానాం నియోజకవర్గం ఎవరివల్ల అభివృద్ధి సాధ్యమవుతుందో వారే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థిగా నిలుస్తారని కార్యకర్తలు, అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. యానాం అభివృద్ధి చెందాలంటే మల్లాడి లాంటి నేత ఉండాలని సిఎం నర్మగర్భంగా మనసులో మాట వెల్లడించారు. దీంతో మల్లాడి అభిమానుల్లో ఉత్సాహం ఎగిసిపడింది. అట్టడుగున ఉన్న యానాం నియోజకవర్గాన్ని కోట్లాది కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నిధులతో ఆదర్శనియోజకవర్గంగాతీర్చిదిద్దిన ఘనత మల్లాడిదేనని స్పష్టంచేశారు.



మళ్లీ సిఎం రంగసామి ఎన్నిక తథ్యం: మల్లాడి.. పుదుచ్చేరికి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ఆర్ కాంగ్రెస్, బిజెపి కూటమి ఘనవిజయం తథ్యమని సిఎంగా రంగసామి ఎన్నికవుతారని మల్లాడి కృష్ణారావు అన్నారు. రంగసామితో తనకు 26 ఏళ్ల అనుబంధం ఉందని నాలుగు పర్యాయాలు సిఎంగా పనిచేసిన రంగసామి పుదుచ్చేరి ప్రజల్లో గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఎటువంటి గర్వం లేకుండా2011లో ఎన్ఆర్కాంగ్రెస్ను స్థాపించి రెండుసార్లు సిఎం అయ్యారన్నారు. . వైఎస్సార్ స్మృతిమందిరం సందర్శన... పుదుచ్చేరి ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు నిర్మాణం చేసిన మహానేత డాక్టర్ వైఎస్సార్ స్మృతిమందిరం కు సిఎం రంగసామిమి వెళ్లి అక్కడ వైఎస్సార్ విగ్రహంకు నివాళులర్పించారు. డిప్యూటీస్పీకర్ రాజవేలు, చంద్రికాప్రియాంక, బాలన్, ముమ్మిడివరం ఎమ్మెల్యేదాట్ల బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

## సముద్రంలోకి తాబేళ్ల పిల్లలను వదిలిన జిల్లా కలెక్టర్



అమలాపురం, మహిన్యూస్,మార్చి 15:తాబేళ్ల రక్షణలో భాగంగా సంరక్షించిన తాబేళ్ల పిల్లలను సముద్రంలోకి జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ విడిచిపెట్టారు.నెల రేవు గచ్చకాయలపొర, వాసాల తిప్ప, ఎస్.యానం శాక్రిమెంట్ ఆయిల్ సముద్ర తీర ప్రాంతాల్లో సుమారు 50,000 తాబేలు గుడ్లను సేకరించి ఇంక్యుబేషన్ సెంటర్లో భద్రపరిచినట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. వాటిలో



తొలి దశలో 300 తాబేలు పిల్లలు పుట్టగా, శనివారం ఉదయం గచ్చకాయలపొర తీరంలో సముద్రంలోకి జిల్లా కలెక్టర్ దంపతులు విడుదల చేశారు. తాబేళ్ల సంరక్షణలో ఇంక్యుబేషన్ సెంటర్ల పాత్ర ఎంతో కీలకమని, గుడ్లను సురక్షితంగా పిల్లలుగా మార్చే ప్రక్రియను "హ్యాచరీ మేనేజ్మెంట్"గా అటవీ శాఖ చేపడుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## రాజోలు నియోజకవర్గంలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




రాజోలు, మహిన్యూస్, మార్చి 15:జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజోలు నియోజకవర్గంలోని మండల ముఖ్య కేంద్రాలలో మామిడికుదురు మండలం లో మామిడికుదురు సెంటర్ నందు , రాజోలు మండలం వనువులమ్మ గుడి సంత మార్కెట్ నందు, మలికిపురం మండలం మలికిపురం సెంటర్ నందు, సఖినేటిపల్లి మండలం రామేశ్వరం- మేటకొడప నందు జనసేన పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలకు రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మండల కేంద్రాలలో జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని స్థాయిల నాయకులు, పార్టీ



కార్యకర్తలు, వీరమహిళలు మరియు జనసైనికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల కోసం పనిచేస్తూ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అదే విధంగా జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు ఇంకా వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జనసేన నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, వీరమహిళలు మరియు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా రాజోలు నియోజకవర్గ ప్రజలందరికీ కూడా ఎమ్మెల్యే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఒత్తిళ్లకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

### - పదోతరగతి విద్యార్థులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు



అమరావతి, మహి న్యూస్ మార్చి 15: రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమవుతున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. బంగారు భవిష్యత్తును నిర్మించుకునే దిశగా ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు విద్యార్థులు మరో కీలక అడుగు వేస్తున్న ఈ సమయంలో లక్ష్యంపైనే దృష్టి పెట్టి శ్రమించాలని మంత్రి సూచించారు. కష్టపడి చదివిన ప్రతిఫలం తప్పక లభిస్తుందని, ధైర్యంగా పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం కల్పించడం, అవసరమైన చోట వైద్య బృందాలను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి కోరారు.

## 10వ తరగతి హాజరవుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం ఎమ్మెల్యే గొండు శంకర్

### ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలి



శ్రీకాకుళం మహి న్యూస్ మార్చి 15:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6.42 లక్షల మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని ఆయన చెప్పారు. ఈ పరీక్షలను మొత్తం 3,415 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులుకు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు హాల్ టికెట్ ఉన్న ప్రతి ఒక్క విద్యార్థికి ఉచిత బస్ బస్సు ప్రయాణం కల్పించినట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పరీక్షలను ఎటువంటి ఆటంకాలు లేకుండా సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.అదే విధంగా విద్యార్థిని విద్యార్థులకుఉచిత బస్సు సౌకర్యం కల్పించిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవకుండా ధైర్యంగా, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. కష్టపడి చదివిన ప్రతి ఒక్కరు మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. అదేవిధంగా"అందరూ విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## శత-శాతం అక్షరాస్యతే లక్ష్యం

### అరసవల్లి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



శ్రీకాకుళం, మహి న్యూస్ మార్చి 15:జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత దిశగా నడిపించడమే మన లక్ష్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వం చేపట్టిన 'అక్షర ఆంధ్ర - ఉల్లాస్' కార్యక్రమం ఎంతో కీలకమైందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీకాకుళం నగరంలోని అరసవల్లిలో ఏర్పాటు చేసిన ప్రాథమిక స్థాయి అక్షరాస్యత పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అభ్యాసకుల హాజరును, పరీక్ష జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా మొత్తం 1,462 కేంద్రాల్లో 1,13,102 మంది అభ్యాసకులు ఈ పరీక్షకు హాజరయ్యేలా విస్తృత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు, వెలుగు వీఓఏలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఇన్విజిలేటర్లుగా వ్యవహరిస్తూ ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నారని అభినందించారు. పరీక్ష ముగిసిన వెంటనే మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేయాలని, అభ్యాసకులు సాధించిన మార్కులను గ్రామ, వార్డు సంక్షేమ సహాయకులు తక్షణమే 'అక్షర ఆంధ్ర' యాప్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ఐసీడీఎస్, మెప్మా, డ్వామా, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అక్షర జ్ఞానం ద్వారానే సామాజికాభివృద్ధి సాధ్యమని, అందుకే ప్రతి ఒక్కరూ శ్రద్ధతో పరీక్ష రాయాలని అభ్యాసకులను కోరారు. ఈ పర్యవేక్షణలో వివిధ శాఖల నోడల్ అధికారులు, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు

# ఇంద్రకీలాద్రిపై పాశుపతేశ్వర ఆలయ పునరుద్ధరణకు సన్నాహాలు


# చారిత్రక ఆధారాలను పరిశీలించిన దేవస్థానం బృందం



విజయవాడ దుర్గగుడి మహి న్యూస్ మార్చి 15:విజయవాడ నగరానికి ఆ పేరు రావడానికి కారణమైన విజయుడు (అర్జునుడు), పరమశివుడిని మెప్పించి పాశుపతాస్త్రాన్ని పొందిన పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి. ఈ పురాణ గాథకు సజీవ సాక్ష్యంగా నిలుస్తూ, ప్రస్తుతం



శిథిలావస్థలో ఉన్న పాశుపతేశ్వర ఆలయాన్ని శుక్రవారం ఉదయం దుర్గ గుడి కార్యనిర్వహణాధికారి (ఈఓ) వీకే శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు సందర్శించారు.ఈరోజు ఉదయం 6:45 గంటలకు దేవస్థానం అర్చకులు, ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి ఈ బృందం కొండపైకి ప్రయాణమైంది. సుమారు గంటన్నర అత్యంత కష్టతర ప్రయాణం తర్వాత కొండపై మారుమూల ప్రాంతంలో ఉన్న పాశుపతేశ్వర ఆలయానికి చేరుకున్నారు. వారణాసి శైలిలో నాలుగు ద్వారాలతో నిర్మితమై, ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న ఈ చారిత్రక ఆలయాన్ని వారు క్షుణ్ణంగా పరిశీలించారు.మహాభారతంలోని వనపర్వం ప్రకారం, కురుక్షేత్ర యుద్ధానికి ముందు దివ్యాస్త్రాల కోసం అర్జునుడు ఇంద్రకీలాద్రిపై ఘోర తపస్సు చేశాడు. ఆ సమయంలో శివుడు కిరాతుడి (బోయవాడు) రూపంలో వచ్చి అర్జునుడితో మల్ల యుద్ధం చేస్తారు. అర్జునుడి పరాక్రమానికి మెచ్చిన శివుడు తన నిజరూపంలో ప్రత్యక్షమై పాశుపతాస్త్రాన్ని ప్రసాదించారు. ఈ ఘట్టానికి గుర్తుగా



ఇక్కడ వెలసిన శివలింగాన్ని అర్జునుడే స్వయంగా ప్రతిష్టించినట్లు పురాణాలు చెబుతున్నాయి. దీనికి సాక్ష్యంగా 7వ లేదా 8వ శతాబ్దానికి చెందిన 'కిరాతార్జునీయ' శిలాశాసనం కూడా ఇదే వివరిస్తుంది.అయితే కాలక్రమంలో శివ లింగం భూమిలోకి వెళ్లినట్లు తెలుస్తుంది.ఈ సందర్భంగా ఈవో శీనా నాయక్ మరియు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ మాట్లాడుతూ.. "పాశుపతేశ్వర ఆలయ పునరుద్ధరణ కోసం భక్తుల నుండి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వస్తున్నాయి. దీనిపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక పంపాము. కొండపైకి వెళ్లే దారిని సుగమం చేయడం, ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరచడం వంటి పనులపై గౌరవ దేవదాయ శాఖ మంత్రి మరియు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాము" అని పేర్కొన్నారు.ఈ పర్యటనలో ట్రస్ట్ బోర్డు సభ్యులు హరికృష్ణ, దేవస్థానం ఇంజినీరింగ్ సిబ్బంది మరియు ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తేనే మోసాలకు అడ్డుకట్ట

### వినియోగదారుల విచక్షణే రక్షణ కవచం వినియోగదారుల కమిషన్ జిల్లా అధ్యక్షుడు రఘుపాత్రుని చిరంజీవి




శ్రీకాకుళం, మహి న్యూస్ మార్చి 15: వినియోగదారులు అప్రమత్తంగా ఉండి, తప్పు జరిగినప్పుడు ప్రశ్నించినప్పుడే వ్యాపారస్తుల్లో భయం కలుగుతుందని, తద్వారా మోసాలను నివారించవచ్చని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ అధ్యక్షులు రఘుపాత్రుని చిరంజీవి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో 'ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం - 2026' వేడుకలు ఘనంగా జరిగాయి. 'సురక్షితమైన ఉత్పత్తులు - విశ్వసనీయ వినియోగదారులు' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య



అతిథిగా మాట్లాడారు.వినియోగదారులు కేవలం ఫిర్యాదులు చేసి వదిలేయకుండా, ఆయా ఫిర్యాదులపై అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకోవాలని, అప్పుడే వ్యవస్థలో జవాబుదారీతనం పెరుగుతుందని చిరంజీవి సూచించారు. ఏ వస్తువు కొన్నా అది ఆరోగ్యానికి మంచిదా కాదా అని మనకు మనమే ప్రశ్నించుకోవాలి.. కొనుగోలు చేసేటప్పుడు విచక్షణతో వ్యవహరిస్తే సగం సమస్యలు దరిచేరవని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది కాలంలో కమిషన్కు 500కు పైగా ఫిర్యాదులు రాగా, విచారణ చేపట్టి 450కి పైగా కేసుల్లో వినియోగదారులకు అనుకూలంగా తీర్పులు ఇచ్చామని వెల్లడించారు. హక్కుల పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థలు పోషిస్తున్న పాత్రను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

### సదస్సు ప్రాంగణంలో తూనికలు

-కొలతలు, ఆహార కల్తీ నియంత్రణ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. పాలలో కల్తీని గుర్తించడం, నిత్యావసర వస్తువుల్లో కల్తీని కనిపెట్టే పద్ధతులు, తూనికల్లో జరిగే మోసాలపై అధికారులు ప్రత్యక్షంగా ప్రదర్శన ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారి జి. సూర్య ప్రకాశరావు, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు బగాది రామమోహనరావు, లీగల్ మెట్రోలజీ సహాయ నియంత్రణాధికారి పి. చిన్నమ్మ, డ్రగ్స్ కంట్రోల్ సహాయ సంచాలకులు ఎం. చంద్రరావు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ చౌదరి లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత, జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త వై. సురేంద్ర బాబు, వాణిజ్య పన్నుల సహాయ కమిషనర్ చంద్రకళ, బీపీసీఎల్ సేల్స్ ఆఫీసర్ యండూరి అన్విత, ఆసరా జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంజి ఆర్. ఎజ్రా, పౌరసరఫరాల శాఖ అధికారులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

శ్రీకాకుళం, మహి న్యూస్ మార్చి 15:ఆంధ్ర రాష్ట్ర సాధకుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను సోమవారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. పాత బస్టాండ్ జంక్షన్ వద్ద కలెక్టర్, ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు కలిసి అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. దివంగత పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా అమరావతిలో నిర్మించిన 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించనుండగా, ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని ఉదయం 11 గంటల నుండి స్థానికంగా వీక్షించేలా ఏర్పాట్లు చేశామని, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రుల ప్రసంగాల అనంతరం స్థానిక శాసనసభ్యులు ప్రసంగిస్తారని, ఈ చారిత్రాత్మక వేడుకల్లో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



శ్రీకాకుళం, మహి న్యూస్ మార్చి,15: నేడు (సోమవారం ):ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నేరుగా పై కార్యక్రమములో లేదా ఆన్లైన్ లో Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. రెవిన్యూ సమస్యలపై పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ సమాంతరంగా ఈ కార్యక్రమంలో నిర్వహించబడును.అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మార్చి 16న పీజీఆర్ఎస్,..

### ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

### -జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగలి



కాకినాడ, మహి న్యూస్ మార్చి 15: ఈ నెల 16న కాకినాడ జిల్లాలో పీజీఆర్ఏ కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా స్థాయిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాస్థాయి అధికారులు అందరూ విధిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రాముఖ్యంగా న్యాయపరమైన సలహాలు, సూచనలు పొందేందుకు కాకినాడ కలెక్టరేట్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్ సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ ఎరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేసి సంప్రదించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనెశీయిఎ. ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చుని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆల్ ద బెస్ట్..! -జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



కాకినాడ మహి న్యూస్ మార్చి 15 :త్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయండి. మీరు పడిన కష్టానికి తగిన ఫలితం తప్పకుండా వస్తుంది, ఉన్నత స్థాయికి ఎదుగుతారు. భయం లేకుండా, మీ ప్రతిభను నమ్ముకుని, ఉత్తమ ప్రదర్శన కనబరచండి. మీ భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షిస్తూ, విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శుభాకాంక్షలు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నానని ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. కాకినాడ జిల్లాలో ఈసారి పదో తరగతి పరీక్షలకు మొత్తం 28,921 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 145 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ఎగ్జామ్ సెంటర్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు మొత్తం 6 సబ్జెక్టులకు గాను 7 పేపర్లు పరీక్షలు రాయాల్సి ఉంటుందన్నారు.

# శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం నందు మూడో వార్షికోత్సవ కార్యక్రమాలు



చిత్తూరు జిల్లా యాదమరి మండలం లో శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం నందు మూడో వార్షికోత్సవ కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించుచున్నారు. 14-03-2026వ నుండి18-03-2026వ తేదీ వరకు బ్రహ్మోత్సవములు మహా అభిషేకములు ఉత్సవములు జరుగునని రజక కులస్తులు తెలిపారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో బంగారుపాళ్యం మండలం, కాటప్పగారి పల్లి పంచాయతీ ఎద్దులవారిపల్లి గ్రామానికి చెందిన పాల్యం దేవయ్య, భారతి వారి కుమారులు ఢిల్లీ ప్రసాద్, దాము ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి దేవతాభిషేకం, రుద్రాభిషేకం, రుద్ర హోమములు విశేష అలంకరణ పూర్ణాహుతి కలశాభిషేకం ద్వజ స్థంభ పూజ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు భక్తులకు ఏర్పాటు చేశారు. ఆలయ దర్శనానికి వచ్చే భక్తులు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాన్ని దర్శించి వారి మ్రొక్కుబడులను తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 18వ తేదీ బుధవారం వరకు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు సి.రవి, కె. భక్తవత్సలం, సప్లయర్స్ మురగయ్య, నాగరాజు తెలిపారు



# నిండ్ర మండల పరిధిలోని నేతమ్స్ షుగర్స్ ప్రైవేట్ లిమిటెడ్ బకాయిల అంశంపై ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయి బకాయిలు చెల్లించడానికి నా వంతు కృషి చేస్తామని

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, మహి న్యూస్ మార్చి 15: ఆదివారం కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండిజిల్లాలోని నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీకు సంబంధించి రైతులు మరియు ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిల వసూళ్లపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు, ఉద్యోగులకు రావలసిన బకాయిలను త్వరితగతిన వసూలు చేసి చెల్లించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ (యూనిట్) లిమిటెడ్‌కు సంబంధించిన బకాయిల వసూళ్ల కోసం అవసరమైన న్యాయపరమైన చర్యలను హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (చీజూ) ద్వారా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు మరియు ఉద్యోగులకు రావలసిన మొత్తాలను త్వరగా చెల్లించేలా చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం, రైతులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు రూ.35.92 కోట్లు కాగా, ఫ్యాక్టరీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ.13.00 కోట్లు ఉన్నట్లు తెలిపారు.ఈ బకాయిలను వీలైనంత త్వరగా వసూలు చేసి సంబంధిత లబ్ధిదారులకు చెల్లించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా చెక్కెర కర్మాగారం కమీషనర్ జి.ముత్యాలు, రైతు సంఘం నాయకులు ఆదినారాయణ రెడ్డి, శ్రీనివాసులు, ఉద్యోగ సంఘనాయకులు భాస్కర్ రెడ్డి, సంపత్ కుమార్, సంబంధిత అధికారులు, రైతులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి



. కాణిపాకం మహి న్యూస్ మార్చి 15:కాణిపాకంలో వెలసిన స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి మంత్రి కి స్వాగతం పలికిన వారిలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్,కాణిపాక ఆలయ చైర్మన్ మణి నాయుడు, టెంపుల్ ఈవో పెంచల కిషోర్, తదితరులు పాల్గొన్నారు కుటుంబ సమేతంగా మంత్రి అభిషేక సేవలో పాల్గొన్నారు స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆలయం వెలుపల మీడియాతో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మాట్లాతూ స్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు.అభివృద్ధిపై మరియు రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆటంకాలన్నీ తొలగిపోయి, సర్వతోముఖాభివృద్ధి పథంలో ముందుకు సాగాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు, ఆలయ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రివర్యులు రోడ్డు మార్గం ద్వారా శ్రీకాళహస్తి పట్టణానికి బయలుదేరి వెళ్లారు

# పూల సుగంధాలతో అలరించిన శ్రీవారి సప్తవర్ణ పుష్పయాగం



చంద్రగిరి,మహి న్యూస్,మార్చి 15 : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 4 గంటల వరకు పుష్పయాగం కన్నులపండుగగా నిర్వహించారు. 12 రకాల పుష్పాలు, 6 రకాల ఆకులతో స్వామివారికి పుష్పయాగాన్ని నిర్వహించారు. చామంతి, రోజాలు, గన్నేరు, సంపంగి, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, తామర, కలువ, మొగలిరేకులు, మాను సంపంగి పుష్పాలు, తులసి, దవనం, మరవం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను ఉపయోగించారు. పుష్పయాగానికి 4 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారు. తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పుష్పాలు విరాళంగా అందాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, గార్డెన్ మేనేజర్ జనార్దన్ రెడ్డి, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్ పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు సిద్ధం కావాలి

**పరీక్షా కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలి**

**హాల్ టికెట్‌తో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.**

**(ఆర్‌టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు జన్నావుల సురేంద్ర.**



చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మార్చి 15. : చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలానికి చెందిన ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర, పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,వార్షిక పరీక్షలకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకుని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆదివారం ఒక పత్రిక సమావేశంలో పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థిని, విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జన్నావుల సురేంద్ర మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో పదో తరగతి అనేది అత్యంత కీలకమైన మలుపు అని, దీన్ని ఎంతో బాధ్యతగా ఎదుర్కోవాలని సూచించారు. ముఖ్యంగా సమయపాలన విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు అధికారులు నిర్ణయించిన సమయం కంటే కనీసం 30 నుండి 45 నిమిషాల ముందుగానే చేరుకోవడం చాలా అవసరం అని తెలిపారు. చివరి నిమిషంలో హడావిడి పడటం వల్ల మానసిక ఆందోళన పెరిగి తెలిసిన సమాధానాలు కూడా మర్చిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, అందుకే ప్రశాంతమైన మనసుతో పరీక్షా హాలులోకి వెళ్లాలని సూచించారు.పరీక్షలంటే భయపడాల్సిన అవసరం లేదని, అవి విద్యార్థుల ప్రతిభను నిరూపించుకునే సువర్ణావకాశమని ఆయన అన్నారు. అనవసరమైన ఒత్తిడికి లోనుకాకుండా, క్రమశిక్షణతో చదివిన విషయాలను ప్రశాంతంగా పేపర్‌పై రాయాలని సూచించారు. "మీరు సాధించే ప్రతి మార్కు మీ తల్లిదండ్రుల కష్టానికి, మీ గురువుల శ్రమకు దక్కే గౌరవం. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.పరీక్షల సమయంలో చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని జన్నావుల సురేంద్ర గుర్తుచేశారు. విద్యార్థులు సమయానికి పోషకాహారం తీసుకోవాలని, తగినంత నీరు తాగుతూ, కంటినిండా నిద్రపోవాలని సూచించారు. అప్పుడే మెదడు చురుగ్గా పనిచేసి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించగలరని తెలిపారు.అదేవిధంగా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉన్నందున ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్య ద్వారా సామాజిక న్యాయం, బాధ్యతాయుతమైన పౌరసత్వం సాధ్యమవుతుందని పేర్కొంటూ విద్యార్థులు ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. చివరగా రాష్ట్రంలోని పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థిని, విద్యార్థులకు మరొక్కసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# క్యాన్సర్ రహిత సమాజం కోసం పాటు పడదాం..

**బ్రెస్ట్ క్యాన్సర్ ప్రాణాంతకం అయినప్పటికీ ప్రాథమిక దశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా నయం చేసే అవకాశాలు 90 శాతం వరకు ఉన్నాయి...**

**వైద్యం కన్నా నివారణే మిన్న అన్న నినాదం స్ఫూర్తిగా మహిళలకు అవగాహన కల్పించాలి...**



తిరుపతి ,మహి న్యూస్, మార్చి 15 :భారతదేశ మహిళలు ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్యల్లో బ్రెస్ట్ క్యాన్సర్ ఒకటన్నారు కోవూరు ఎమ్మెల్యే మరియు టిటిడి పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్ లోని పద్మావతి ఆడిటోరియంలో బ్రెస్ట్ ఇమేజింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ సెమినార్ లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైద్యం కన్నా నివారణే మిన్న అనే నినాదాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని ఆమె సూచించారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది మహిళలు క్యాన్సర్ లక్షణాలను సకాలంలో గుర్తించలేక పోతున్నారని తత్ ఫలితంగా 50 శాతానికి పైగా మహిళలు వ్యాధి ముదిరి తీవ్ర స్థాయికి చేరిన దశలో గుర్తిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెస్ట్ క్యాన్సర్ ప్రాణాంతకం అయినప్పటికీ ప్రాథమిక దశలోనే గుర్తిస్తే 90 శాతానికి పైగా కేసులను చికిత్స ద్వారా నయం చేయవచ్చని ఆమె స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, ఆశా కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తల వంటి క్షేత్ర స్థాయి ఆరోగ్య కార్యకర్తలను సమన్వయం చేసుకొని గ్రామీణ మహిళలను చైతన్య పరచాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కోరారు. వైద్య రంగంలో ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు డిజిటల్ మమోగ్రఫీ వంటి విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఇవి అత్యంత ఖచ్చితత్వంతో క్యాన్సర్‌ను గుర్తించగలవని ఆమె తెలిపారు. ఈ ఆధునిక సాంకేతికత కేవలం నగరాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలలోని పేద మహిళలకు కూడా అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయాలని ఆమె సూచించారు. స్విమ్స్ వైద్యుల సహకారంతో కోవూరు నియోజకవర్గంలో రెండు నెలల పాటు పింక్ బస్సు ద్వారా 35 ఏళ్లు పైబడ్డ మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించి కొందరు మహిళలలో ప్రాథమిక దశలోనే బెస్ట్ క్యాన్సర్ ను గుర్తించిన తమ అనుభవాలను ఆమె వివరించారు. భవిష్యత్తులో టీటీడీ మరియు ప్రభుత్వ మద్దతుతో మరిన్ని మొబైల్ క్యాన్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసి ప్రతి మహిళకు ముందస్తు గుర్తింపు పరీక్షలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

# విజ్ఞాన్ పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభం




చిత్తూరు జిల్లా/బంగారుపాళ్యం మార్చి 15. : చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆదివారం బంగారుపాళ్యం పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో, బ్రహ్మర్షి పత్రీజీ దివ్య ఆశీస్సులతో పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకృష్ణ పిరమిడ్ ధ్యాన శక్తి కేంద్రం పలమనేరు నుంచి బాలాజీ, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ఆర్.ఎన్.రవితేజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యాన శక్తి యొక్క గొప్పతనాన్ని గురించి వివరించడం జరిగింది. ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.శాకాహార విశిష్టతను వివరించారు. ఈకార్యక్రమంలో ధ్యాన గురువు ప్రభాకర్ ఆధ్వర్యంలో భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగింది.


# నేటి (ఈ నెల 16 వ తేదీ ) నుండి ఈ నెల 25 వ తేదీ వరకు "రైతన్నా మీకోసం వారోత్సవాలు"

**జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో కార్యక్రమ నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**




చిత్తూరు, మహి న్యూస్ మార్చి15:నేటి (ఈ నెల 16 వ తేదీ ) నుండి 25 వరకు రైతన్నా మీకోసం వారోత్సవాలు నిర్వాహన జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాలలో జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, రైతుల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి 'రైతన్న మీకోసం' (=వ్ఘ్మ్బఅఖు వీవవసీఖిఎ) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ కార్యక్రమం ద్వారా ఖరీఫ్ సీజన్ లో సాగు పద్ధతుల పై అవగాహన ,పంటల ప్రణాళిక,ఆధునిక సాంకేతికత, మరియు రైతులకు అవసరమైన సూచనలపై అవగాహన కల్పిస్తారు. వ్యవసాయ అభివృద్ధికి ఊతం ఇచ్చే పంచ సూత్రాలతోపాటు ఎల్నినో నేపథ్యంలో ప్రాంతాల వారిగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సూచనలను ఇవ్వనున్నారని,ఈ కార్య క్రమంలో నేల, నీరు ను సంరక్షించే వివిధ ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహనా కల్పిస్తారన్నారు. వ్యవసాయ రంగం పై గల్ఫ్ యుద్ధ ప్రభావం, ఎల్నినో ఏర్పడ నున్న నేపథ్యంలో ప్రతికూల అంశాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు రైతులను అప్రమత్తం చేయడానికి దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆదారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెస్సింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని, కావున రైతు సోదరులు ఈ కార్యక్రమమ ను సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటన లో తెలిపారు.



# జర్నలిస్టులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

## అమర హాస్పిటల్ ఎండి గౌరినేని రమాదేవి



తిరుపతి ,మహి న్యూస్,మార్చి 15 :మంచి ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యవంతమైన జీవనం పొందవచ్చని అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, స్లీపింగ్ మెడిసిన్ వైద్య అన్నిపనురాలు డాక్టర్ గౌరినేని రమాదేవి అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం అమర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ అనుక్షణం వార్తల సేకరణలో బిజీగా ఉంటూ అనేక ఒత్తిళ్లకు గురవుతున్న పాత్రికేయులు ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే మొదట ఆహారపు అలవాట్లపై ఆధారపడి ఉంటుందన్నారు. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్డు లాంటివి ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఒకప్పటిలో ఆహారం తక్కువై అనారోగ్యానికి లోనయ్యే వారని, కాని ఇప్పుడు అనవసరమైన ఆహారం ఎక్కువ తినడం వల్ల అనారోగ్య పాలవుతున్నారన్నారు. ప్రతి మనిషికి నిద్ర ఎంతో ముఖ్యమని, ప్రతిరోజు 7 నుంచి 8 గంటలు తప్పక నిద్రపోవాలని సూచించారు. డాక్టర్ వెంకట శివకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బులు వస్తుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రతి ఒక్కరు తమ దైయనందిన జీవితంలో నడక, యోగ, మెడిటేషన్ లాంటివి తప్పక అలవర్చుకోవాలని, అప్పుడే గుండె ఆరోగ్యంగా ఉంటుందని ఆయన సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షు, కార్యదర్శులు మురళి, బాలచంద్ర మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి అమర యాజమాన్యం ప్రెస్ క్లబ్ పాత్రికేయులకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఇందులో అమర హాస్పిటల్ వైద్యులు జనరల్ మెడిసిన్ డాక్టర్ వరుణ్, ప్రముఖ గైనకాలజిస్ట్ హిందూజ విద్మహే, యూరాలజీ డాక్టర్ మనోజ్, డాక్టర్ మేఘన పాల్గొన్నారు. దాదాపు 150 మంది పాత్రికేయులు, వారి కుటుంబం సభ్యులకు వైద్య సేవలు అందించారు. అదేవిధంగా బిపి, షుగర్, ఎల్ ఎఫ్ టి, ఈసిజి తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# సంస్కృత వర్సిటీలో వేద ఘోష: శృంగేరి జగద్గురువుల రాకతో పునీతమైన ప్రాంగణం



తిరుపతి,మహి న్యూస్, మార్చి15 :తిరుపతిలోని నేషనల్ సంస్కృత యూనివర్సిటీ లో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శృంగేరి శారదా పీఠాధీశ్వరులు జగద్గురు విధూశేఖర భారతి స్వామి వర్సిటీని సందర్శించి, రామ రంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన 'వేద సదస్సు'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్కృత వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి స్వామీజీకి భక్తిశ్రద్ధలతో ఘనస్వాగతం పలికి ఆశీస్సులు అందుకున్నారు. స్వామీజీ రాకతో వర్సిటీ క్యాంపస్ పావనమైందని వైస్ ఛాన్సలర్ కొనియాడారు.

### శాస్త్ర విజ్ఞానంతోనే ధర్మ రక్షణ

వేద సదస్సులో శృంగేరి శారదా పీఠం జగద్గురువులు విధూశేఖర భారతి స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ.. సంస్కృత అధ్యయనంలో నేషనల్ సంస్కృత యూనివర్సిటీ అగ్రగామిగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇక్కడ చదువుకునే విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని, వారు సంస్కృత విజ్ఞానాన్ని, భారతీయ ధర్మం యొక్క గొప్పతనాన్ని సమాజానికి చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. శాస్త్ర విజ్ఞానాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా వివరించడం ద్వారా ధర్మ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

### ఆదర్శవంతమైన పౌరులుగా ఎదగాలి

ఆధ్యాత్మికతను అలవర్చుకోవడంతో పాటు గురువుల పట్ల నిశ్చలమైన భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలని స్వామీజీ హితబోధ చేశారు. ప్రతి ఒక్కరూ ధర్మబద్ధమైన జీవనం సాగిస్తూ, తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ దేశానికి ఆదర్శవంతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు వేద పండితులను స్వామీజీ ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు.

### కార్యక్రమ నిర్వహణ

వేద భాష్య విభాగం అధిపతి డాక్టర్ నిరంజన్ మిశ్రా పర్యవేక్షణలో, న్యాయ విభాగం ప్రొఫెసర్ కుప్పా విశ్వనాథం వ్యాఖ్యానంతో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు తిరుపతి నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామీజీ మంగళాశాసనాలు అందుకున్నారు.



RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

# ఈ నెల 16వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## అర్జీలు "meekosam.ap.gov.in" లో నమోదు చేసుకోవచ్చు

## సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల,మహి న్యూస్ మార్చి, 15 : ఈ నెల 16వ తేదీన (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో meekosam.ap.gov.in ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర ఎఫ్ఎల్ఎన్ఏ తుది పరీక్ష విజయవంతంగా నిర్వహణ



నంద్యాల, మహి న్యూస్ మార్చి 15:- నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర - ఫ్లానా"(ప్రాధమిక చదువు మరియు సంఖ్యా నైపుణ్యాల అంచనా పరీక్ష" (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ ) తుది పరీక్ష ఆదివారం విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం



1,00,686 మంది అభ్యసకులను లక్ష్యంగా నిర్ణయించగా, 1,01,081 మంది అభ్యసకులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 1,024 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్షకు 1,00,993 మంది అభ్యసకులు హాజరుకాగా, 88 మంది గైర్హాజరైనట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల స్థాయి అధికారులు, విద్యాశాఖ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతమైన ఏర్పాట్లు చేయడంతో పరీక్ష ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష నిర్వహణలో సహకరించిన సంబంధిత శాఖల అధికారులకు, సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు.

# నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 15: కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగాసమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా https://Meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# సంధ్య పోగు సోమన్న మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 15: కోడుమూరు నియోజకవర్గం సి బెలగల్ మండలం, మారందొడ్డి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ భర్త సంధ్యపోగు సోమన్న (65) ఆదివారం అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈవిషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకొన్న కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆ కుటుంబానికి ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 15: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న జిల్లా విద్యార్థులకు ఎంపీ బస్తిపాటి నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్న ఆయన పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు.పరీక్షల పట్ల ఎలాంటి భయం ,ఆందోళనకు లోనుకాకుండా ప్రశాంతంగా పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయలన్నారు.పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయం కంటే ముందే చేరుకోవాలన్నారు.ఇప్పటి వరకు చదివిన అంశాలను ఒకసారి గుర్తుచేసుకోవడంతో పాటు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా చదివి, శక్తి సామర్థ్యాల మేరకు ఉత్తమంగా సమాధానాలు రాయలని సూచించిన ఎంపీ విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించి, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం

## మండల వ్యవసాయ అధికారి,నంద్యాల ప్రసాద్ రావు



నంద్యాల మహి న్యూస్ మార్చి 15: ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో మాదిరిగానే ఈ నెల 16, 17, 18, 23, 24 25 వ తేదీలలో ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడునని, ఇందులో భాగంగా మండలం లోని అన్ని గ్రామాల్లో, గ్రామ స్థాయి బృందం అనగా గ్రామ వ్యవసాయ సహాయకుడు, వెటర్నరీ సహాయకుడు, గ్రామ రెవెన్యూ అధికారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్ , అందరూ బృందంగా ప్రతి రోజూ 90 రైతు కుటుంబాలను వారి ఇంటి వద్ద కలిసి మన ముఖ్యమంత్రి 5 సూత్రాలను వివరించి, అలాగే వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలోని సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలియజేయడం, రైతులకు రాబోయే ఖరీఫ్ లో వర్షాభావ పరిస్థితులు (ఎల్లి నో ప్రభావం) గురించి తెలియజేసి, దీనిని ఎదుర్కోవటానికి చేపట్టవలసిన వ్యవసాయ పద్ధతుల గురించి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే రాబోయే ఎండ కాలంలో పశువుల సంరక్షణకు చేపట్టవలసిన జాగ్రత్తలను తెలియజేయటం, ఉద్యాన పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేయటం జరుగుతుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరడమైనది.

# ముమ్మరంగా పన్ను వసూళ్లు

## 44.46 శాతానికి చేరిన ఆస్తి పన్ను వసూళ్లు

## సెలవు రోజుల్లోనూ పన్ను వసూళ్ల కేంద్రాలు



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి15: కర్నూలు నగరపాలక సంస్థ పన్ను వసూళ్లను ముమ్మరం చేసింది.మరో రెండు వారాల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ఆలోపు మొండి బకాయిలన్నింటినీ రాబట్టేందుకు రెవెన్యూ విభాగ సిబ్బంది నగరవ్యాప్తంగా వసూళ్లు చేపడుతున్నాయి. ఇప్పటివరకు ఆస్తి పన్ను 44.46 శాతంతో రూ.64.32 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి.తాగునీటి కొళాయి చార్జీల రూపంలో 35.54 శాతంతో రూ.6.74 కోట్ల వసూళ్లు పూర్తయ్యాయి.ట్రేడ్ లైసెన్స్ పాత రుసుములను యథావిధిగా కొనసాగించడంతో శానిటేషన్ సిబ్బంది వసూళ్లను ముమ్మరం చేశారు.దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయం, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయం, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహ కల్ప 92,93వ సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయం, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. మార్చి 31 వరకు సెలవు రోజుల్లో కూడా పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా యూపీఐ ప్లాట్‌ఫాంల ద్వారా పన్నులు చెల్లించే సౌకర్యం కల్పించారు.



# విద్యార్థులు చిన్న వయసు నుంచే క్రమబద్ధంగా చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలి

## బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ఏ వి రమణారెడ్డి






కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి15: విద్యార్థులు చిన్న వయసు నుంచే క్రమబద్ధంగా చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ఏ వి రమణారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ హనీఫ్ మరియు సీఈవో చరితారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఆదివారం కర్నూలు నగరంలోని డివిఆర్ మెన్షన్ లో జేఈఈ అండ్ నీట్ అవగాహన కార్యక్రమం కర్నూలు బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, కర్నూలులో ఫిజిక్స్ వాలా సంస్థ సహకారంతో విద్యార్థులు మరియు తల్లిదండ్రుల కోసం జేఈఈ అండ్ నీట్ అవగాహన (ఓరియంటేషన్) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చైర్మన్ ఏ వి రమణ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ హనీఫ్, మరియు సీఈఓ చరితా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వారు విద్యార్థులు చిన్న వయస్సు నుంచే క్రమబద్ధంగా చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా నిపుణులు



జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ)మరియు నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ )పరీక్షల ప్రాముఖ్యత, పరీక్షల విధానం, మరియు ముందుగానే ప్రణాళికతో సిద్ధమయ్యే విధానాల గురించి వివరించారు.అలాగే కార్యక్రమానికి నిశాంత్ మిశ్రా (క్లస్టర్ బిజినెస్ హెడ్ )(ఏపీ అండ్ టి ఎస్) మరియు డా. వెలగపూడి సాయిరామ్ (సెంట్రల్ హెడ్) ఫిజిక్స్ వాలా హాజరై విద్యార్థులకు విలువైన మార్గదర్శకత్వం అందించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని, పోటీ పరీక్షలపై స్పష్టమైన అవగాహన పొందారు.చివరగా పాఠశాల యాజమాన్యం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, ఫిజిక్స్ వాలా బృందం, మరియు పాల్గొన్న విద్యార్థులు--తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీఎస్పీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మన్యశ్రీ కాన్షీరాం 92వ జయంతి వేడుకలు



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 15:బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ కాన్సిరాం 92వ జయంతి కార్యక్రమం ఆదివారం ఆదోనిలోనే ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు మల్లేకల్, చింతనూరు నాగరాజు హాజరయ్యారు.మొదటగా భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరాం చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులర్పించారు.అనంతరం గాడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాధికారానికి దూరంగా ఉన్నటువంటి అనేక కులాలను దగ్గరకు చేర్చుకొని బహుజన కులాలుగా మార్చి అధికారపు సింహాసనం మీద కూర్చోబెట్టిన గొప్ప రాజకీయ ఉద్యమ శిల్పి మాన్యశ్రీ కాన్షీరాం అన్నారు.ఓటుకి నోటు పంచుతూ ఓటర్లకు చీపులికరు పంచుతూ ఓటర్లను బానిసలుగా చేసిన రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా బీఎస్పీ పార్టీని స్థాపించి అదే ఓటర్లను వారిని బానిసలుగా మార్చిన రాజకీయ పార్టీల గుండెల మీద ఏనుగు అంబారీ ద్వారా ఊరేగించి రాజ్యాధికారపు సింహాసనం మీద కూర్చోబెట్టిన గొప్ప అంబేద్కర్ వారసుడు కాన్షీరాం అని అన్నారు.రాజకీయ అధికారమే సామాజిక మార్పుకు మాస్టర్ కి అనే మహత్తర ఆలోచనతో దేశవ్యాప్తంగా దళితులను,ఆదివాసీలను ఇతర వెనుకబడిన వర్గాలను మరియు మైనార్టీలను ఒకే బహుజన శక్తిగా ఏకం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు.నేటి బహుజన యువత కాన్షిరం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికార పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జోనల్ ఇన్చార్జిలు రాష్ట్ర కార్యదర్శులు కర్నూల్ కడప అనంతపూర్ నంద్యాల సత్యసాయి జిల్లాల ఇన్చార్జి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జిలు ,అధ్యక్షులు పాల్గొన్నారు.



# వేదాస్ కమలాపురం పాఠశాల తొమ్మిదవ వార్షికోత్సవము..



కడప మహి న్యూస్ మార్చి 15.: కమలాపురం పట్టణం స్థానిక అమరావతి కళ్యాణ మండపం నందు వేదాస్ ఇన్స్టిట్యూషన్స్ వారి కమలాపురం వేదాస్ పాఠశాలలో తొమ్మిదవ వార్షికోత్సవ సెలబ్రేషన్స్ జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించి, ప్రిన్సిపాల్ వసుంధర పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల యొక్క రిపోర్టు గురించి వివరించారు. అనంతరం చిన్నారుల స్టెప్పులతో, అంగరంగ వైభవముగా, చిన్నారుల డ్యాన్సులతో, అదిరిగొట్టే స్టెప్పులతో, నాటికలతో, తల్లిదండ్రుల కరతాల ధ్వనులతో, అమరావతి కళ్యాణ మండపం లో కలర్ ఫుల్ డే గా వేదాస్ పాఠశాల 9వ వార్షికోత్సవ ఉత్సవాలు అత్యద్భుతముగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుంధర అధ్యక్షతన కన్నుల విందుగా జరిగినది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దినేష్, పాఠశాల వైస్ చైర్మన్ దిలీప్ రెడ్డి, దీరజ్ మెయిన్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, భారీ ఎత్తున పాల్గొన్నారు. వార్షికోత్సవం అనంతరము భోజన ఏర్పాటు చేసి అందరి మన్నలను పొందిన వేదాస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ కమలాపురం వారికి తల్లిదండ్రులు ఎంతో కృతజ్ఞతతో అభినందనలు, పాఠశాల యాజమాన్యం వారికి తెలియజేశారు.



# అన్నమయ్య 523 వ వర్ధంతి...

## డాక్టర్ ఎన్. తులసి రెడ్డి



వేంపల్లి మహి న్యూస్ మార్చి 15.: అన్నమయ్య 523వ వర్ధంతి వేంపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ, అన్నమయ్య గొప్ప సామ్యవాది, తొలి వాగ్గేయకారుడు, పద కవితా పితామహుడు, సంకీర్తనచార్యుడు అని కొనియాడారు. అన్నమయ్య 600 సంవత్సరాల క్రితమే 15వ శతాబ్దంలో తేట తేట, అలతి అలతి తెలుగు పదాలతో 32 వేల భక్తి, శృంగార, వైరాగ్య సంకీర్తనలను తెలుగు జాతికి అందించిన పద కవితా పితామహుడు. "బ్రహ్మమొక్కటే పర బ్రహ్మమొక్కటే, నిండార రాజు నిద్రించు నిద్రయునొకటే, అండనే బంటు నిద్ర అదియునొకటే" అని సామ్య వాద సిద్ధాంతాన్ని, మనుషులంతా ఒక్కటే అని చెప్పిన గొప్ప సామ్యవాది అన్నమయ్య. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి శ్రీమతి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మనోబంధు, శ్రద్ధ ఫౌండేషన్ సహకారంతో ప్రత్యేకమైన విశిష్ట సేవలు



కడప మహి న్యూస్ మార్చ్ 15.: ఆరుగురు పేషెంట్లు మనోబంధు ఫౌండేషన్ కడప మెంటల్ కేర్ హాస్పిటల్ నుండి ట్రీట్మెంట్ అనంతరం వారి ఇళ్లకు చేర్చడానికి శ్రద్ధ ఫౌండేషన్ సహకారంతో రీ యూనియన్ చేయడానికి ముంబై పంపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మనోబంధు ఫౌండేషన్ ప్రతినిధులు మాబువల్లి, అనూష పాల్గొన్నారు. శ్రద్ధ ఫౌండేషన్ మేధాపాటిల్ అండ్ శ్రీనివాస్ గారు సహకారం అందించారు. ఆరుగురు పేషెంట్లు ఇతర రాష్ట్రాలకు చెందినవారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన

## - చమర్తి జగన్ మోహన్ రాజు



కడప మార్చ్ 15 మహి న్యూస్ బ్యూరో: ఒంటిమిట్ట మండలం సాలాబాద్,మల్కాటిపల్లె గ్రామం నందు ఆదివారం శ్రీశ్రీశ్రీ వీర గంగమ్మ జాతర మహోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హాజరై .అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ప్రారంభించి ఎద్దుల పోటీలను ఆసక్తిగా తిలకించారు. గ్రామంలో పర్యటించిన ఆయనకు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఎద్దుల పోటీలో గెలుపొందిన వారికి స్థానిక టిడిపి నాయకులచే నగదు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ డే వేడుకలు




కడప, మార్చి 15:- మహి న్యూస్ బ్యూరో: కడప శివార్లో వున్న నిర్మల ఫార్మసీ కాలేజ్ నందు వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. చీఫ్ గెస్ట్ గా ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ డా. సాయి రమేష్,కన్స్యూమర్ ఫోరమ్ అడ్వకెట్ మల్లికార్జున,కడప కమీషనర్ రాకేష్ చంద్రా, అసిస్టెంట్ డ్రగ్ కంట్రోల్లర్ ఆశ, లీగల్ మెట్రోలజీ ఇన్స్పెక్టర్ రమేష్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ రమేష్, టిడిపి జనరల్ సెక్రటరీ హరిప్రసాద్, జిల్లా చైర్మన్ కిషోర్, వైస్ చైర్మన్ కోట. సుబ్బారావు, ఉమామహేశ్వర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా!మోహన్ కుమార్, సుబ్బారెడ్డి, బి.సురేష్, చలపతి, బాలకృష్ణ, రామకృష్ణ నాయక్, రాధాకృష్ణ, నౌషాద్ బాషా, మెరుగు. రాధాకృష్ణ, మౌనిక, శివకుమార్, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ (అడ్మిన్ ) మద్దెల. సురేష్ బాబు మాట్లాడుతూ మన సొంత అవసరాల కోసం ఏదైనా వస్తువు, సేవలను కొనుగోలు చేసి ఉపయోంచుకొనే వారిని వినియోగదారిని అంటారని చెప్పారు.వినియోగదారులు హక్కుల, రక్షణ చట్టం 1986 గురించి వివరిస్తూ, మళ్ళీ ఈ చట్టాన్ని 2019 లో మార్పులు చేసి 2020 లో కొత్తగా వచ్చిన మార్పుల గురించి వివరించారు. ఈ చట్టం ప్రకారం ప్రతి వినియోగదారునికి కొన్ని హక్కులుంటాయని అవి భద్రతహక్కు, సమాచారం పొందే హక్కు,,ఎంపిక చేసుకొనే హక్కు,వినబడేహక్కు, పరిహారం పొందేహక్కు,వినియోగదారుల విద్యాహక్కు. అని అలాగే హక్కులతో పాటి బాధ్యతలు కూడా తెలిపాశారు. ఏదైనా వస్తువు కొనేటప్పుడు బిల్ కచ్చితంగా తీసుకోవాలని, నాణ్యమైన ఐ.ఎస్.ఓ.,ఎఫ్.ఎస్.ఎస్.ఐ.,ఐ.ఎస్.ఐ., లీగల్ మెట్రోలజీ సర్టిఫికెట్ కలిగి తయారు చేసే వాటర్ ను మాత్రమే వాడాలని కడప జిల్లాలో 80 శాతం సర్టిఫికెట్ లేకుండా, నాణ్యమైన వాటర్ ఇవ్వకుండా కొన్ని వాటర్ ప్లాంట్స్ తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందుతున్నారని, కొన్ని రెస్టారెంట్ లలో టేస్ట్ కోసం రకరకాల పొడులు కలుపుతున్నారని తెలిపారు. కొన్ని స్వీట్ స్టాల్ దగ్గర విపరీతమైన ఈగలు ఉన్నాయని, మెడికల్ స్టోర్ లో అర్హతలేని వారు ఇష్టమొచ్చినట్లు ఆంటిబయోటిక్, షెడ్యూల్ డ్రగ్స్ అమ్ముతున్నారని, ఫార్మసీ యాక్ట్ 1948 సెక్షన్ 42,డ్రగ్ అండ్ కాస్మెటిక్ యాక్ట్ 1940 సెక్షన్ 65 ప్రకారం ప్రతి మందుల షాప్ లో ఫార్మసిస్ట్ ఉండాలి కానీ అది కను మరుగైపోతుందని దీనివలన వినియోగదారుడు చాలా నష్టపోతున్నాడని చెప్పారు. ఎవరైనా వస్తువులు కొని నష్టపోతే కన్స్యూమర్ కోర్టులో కేస్ వేయాలని డిస్ట్రిక్ట్ కోర్టులో రూ.0 నుండి 5 లక్షల వరకు వేయొచ్చని, స్టేట్ కన్స్యూమర్ కోర్టులో 5 లక్షల నుండి 2 కోట్ల వరకు నష్టపరిహారాంపై కోర్టును ఆశ్రయ్యించవచ్చని, 2 కోట్ల నుండి ఆ పైన ఎందైనా నేషనల్ కన్స్యూమర్ కోర్టులో కేస్ వేసి పరిహారం పొందవచ్చని తెలియజేశారు.



# నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కడప జిల్లా చైర్మన్ గా బత్తల పవన్ నియామకం



కడప మార్చి 15 మహిన్యూస్:- బ్యూరో: భారతీయ జనతా పార్టీకి తాను చేసిన సేవలు గుర్తించి నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కడప జిల్లా చైర్మన్ గా తనను నియమించారని బత్తల పవన్ కుమార్ తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత ఎమ్మెల్సీ సోము వీర్రాజు కు,ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బి.ఎన్ మాధవ్ కు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే రాష్ట్ర అధికార ప్రతినిధి, ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి,బిజెపి కడప జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనకు ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని,శాయశక్తుల, శక్తివంచన లేకుండా పనిచేస్తానని..కడప జిల్లా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తానని బత్తల పవన్ చెప్పారు

# భారీగా ఎర్రచందనం స్వాధీనం

## దుంగలతో పాటు వాహనం పట్టివేత




సుండుపల్లి /కడప. మహిన్యూస్. మార్చి:15: శేషాచల అడవుల నుండి అక్రమంగా ఎర్రచందనం నరికి రవాణా చేస్తున్న స్మగ్లింగ్ పై దాడి చేసి భారీగా ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకోవడంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సాని పాయి రేంజర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు అన్నమయ్య జిల్లా డీఎఫ్ఓ ఆదేశాలమేరకు మరియు మదనపల్లి సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు సూచనమేరకు రాయవరం క్రాస్ దగ్గర వాహనాలను తనిఖీ చేయుచుండగా ఒక ఇన్నోవా వాహనము ఆపకుండా వెళ్లగా దానిని వెంబడించగా గుండ్లపల్లి దగ్గరలోని గొల్లపల్లి చెరువు దగ్గర అపుటకు ప్రయత్నించగా కారును రివర్స్ చేయుటకు ప్రయత్నించి అది బోల్తా కాగా అందులోని డ్రైవర్ పారిపోగా అందులో 21 ఎర్రచందనం దుంగలు బరువు 612 కేజీలుగా ఉన్నాయని మరియు వాహనం ఏపీ 03దీూ9139 /వీఎ 02ఏపీ 1846 కలిపి 6,00,000 విలువ ఉంటుందని తెలియజేశారు అలాగే జిల్లేడు మందా బీట్ పోరా కనుమ ప్రదేశంలో 10 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామని వాటి బరువు 254 కేజీలు ఉందని తెలియజేశారు ఈ దాడుల్లో రాయవరం డిప్యూటీ రేంజర్ . రమేశ్ బాబు, ఎఫ్ బి ఓ లు అంజనాస్వాతి, వెంకటేశ్వర్లు, ముదుంపాడు మరియు రాయవరం బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ తాళ్లపాక అన్నమయ్య 523వ వర్ధంతి మహోత్సవాలు ప్రారంభం

## అన్నమాచార్య కళామందిరంలో ఆకట్టుకున్న సంకీర్తనల గోష్ఠిగానం



తిరుపతి/, రాజంపేట. మహిన్యూస్ మార్చి 15: శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతి మహోత్సవాలు టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆలపించిన సప్తగిరి సంకీర్తనల గోష్ఠిగానం ఆకట్టుకుంది. ఉదయం 9 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు, స్థానిక కళాకారులు కలిసి ద్వాదశి, సప్తగిరి సంకీర్తనలను రాగయుక్తంగా ఆలపించారు. ఇందులో "బ్రహ్మకడిగిన పాదము.శరణంటూ. హరి అవతారమితడు అన్నమయ్య.శరణు శరణు. కీర్తనలను కళాకారులు ఆలపించారు. అనంతరం హారతి, మహానివేదన చేపట్టారు.తాళ్లపాక, 108 అడుగుల విగ్రహం వద్ద.అన్నమాచార్యుల ధ్యాన మందిరంలో అన్నమయ్య విగ్రహానికి అభిషేకం జరిగింది. అభిషేకంలో భాగంగా అన్నమయ్య విగ్రహానికి జలంతో శుద్ధి గావించి పాలు, పెరుగు, తేనె, పంచదార, టెంకాయ, నీరు, పసుపు, గంధం, సుగంధ, పరిమళ ద్రవ్యాలతో అర్చక వేద మంత్రోత్సవాల నడుమ అభిషేకం జరిగింది. అనంతరం అన్నమయ్య విగ్రహానికి పట్టు వస్త్రాలు, పుష్పమాలతో అలంకరించి ధూప దీప నివేదన కర్పూర హారతి అన్నమయ్య భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నమాచార్య ప్రాజెక్టు వారు నగర సంకీర్తనలో పాల్గొని గోష్టి గానం నిర్వహించారు. ఉదయం 8 నుండి 11 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు సంగీత సభ, రాత్రి 8 నుండి 9.30 గంటల వరకు హరికథ గానం చేయనున్నారు. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

# భార్య ఆత్మహత్యకు ప్రేరేపించిన భర్త అరెస్ట్



రాజంపేట. మహిన్యూస్. మార్చి:15 : రాజంపేటపట్టణం మన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయనపల్లిలో జరిగిన కృష్ణవేణి మృతి కేసులో ఆమె భర్త శ్రీరామ్ శ్రీనివాసులును ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. రైల్వే లోకో పైలట్‌గా పనిచేస్తున్న నిందితుడు, మద్యానికి బానిసైన భార్యను వేధించడమే కాకుండా, ఆమె ఉరివేసుకుంటున్న దృశ్యాన్ని సెల్‌ఫోన్‌లో వీడియో తీస్తూ చనిపోవాలని ప్రేరేపించినట్లు విచారణలో తేలింది. ఇన్‌స్పెక్టర్ లింగప్ప నిందితుడిని ఇసుకపల్లి క్రాస్ వద్ద అదుపులోకి తీసుకుని, సెక్షన్ 108 బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# కడపలో రైతన్న మీకోసం వారోత్సవాలు.


## కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప మహి న్యూస్ మార్చి 15. : వైఎస్ఆర్ కడప జిల్లాలో "రైతన్నా మీకోసం" వారోత్సవాలు ఈ నెల 16 నుండి 25 వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఖరీఫ్ సీజన్ లో సాగు పద్ధతుల పై అవగాహన, పంటల ప్రణాళిక, ఆధునిక సాంకేతికత, మరియు అవసరమైన సూచనలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. వ్యవసాయ అభివృద్ధికి ఊతం ఇచ్చే పంచ సూత్రాలతోపాటు ఎల్నినో నేపథ్యంలో ప్రాంతాల వారిగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సూచనలు ఇవ్వబడతాయి. నేల, నీటిని సంరక్షించే వివిధ ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి కోరుతున్నారు.

# కడపలో ముస్లిం సోదరులకు ప్రార్థనలకు ప్రత్యేక ఏర్పాట్లు

## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి.



కడప మహి న్యూస్ మార్చి 15.: కడప నగరంలోని బిల్టప్ మరియు దండు ప్రాంతాలలో గల ఈద్గాల వద్ద ముస్లిం సోదరుల ప్రార్థనల నిమిత్తం చేసిన ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, కడప కమిషనర్



రాకేష్ చంద్ర ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుధ్యం మరియు ఇతర మౌలిక వసతులపై దిశానిర్దేశం చేశారు. పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పోలీసు శాఖ ప్రతినిధులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి నేతలు ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



కడప బ్యూరో మార్చి 15 మహి న్యూస్: పెండ్లిమర్రి మండలం, పగడాలపల్లె గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎస్ పి గంగిరెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పి కృష్ణ చైతన్య రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విందును ఆరగించారు .. అనంతరం ఎమ్మెల్యే కార్యకర్తలతో మాట్లాడారు కార్యక్రమంలో టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విందును అరగించారు

# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు చేయూత... నైపుణ్య శిక్షణ..స్టార్ట్ అప్ కడప. .

**"స్టార్టప్ కడప" కార్యక్రమం పరిశ్రమలు, నిపుణులు కలిసి నడిపే ఒక ఎకోసిస్టమ్‌గా ఉండాలి**

**స్థానిక వనరులను ఉపయోగించి స్థానికంగానే మార్కెట్‌ను సృష్టించడం .**

**వచ్చే నెలలో స్టార్ట్ అప్ కడప భవన నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి...**




వైయస్సార్ కడప, మహి న్యూస్ మార్చి 15: ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు చేయూత.. నైపుణ్య శిక్షణ ను అందించే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం స్టార్ట్ అప్ కడప కార్య క్రమాన్ని రూపొందించి అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు... ఆదివారం జిల్లా కలెక్టర్ స్టార్ట్ అప్ కడప కు సంబంధించి "ఎన్నారై ల"తో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమం యొక్క లక్ష్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిరుద్యోగవిద్యావంతులైన యువతకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు నైపుణ్య శిక్షణ ను అందించే లక్ష్యం తో స్టార్ట్ అప్ కడప కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు ప్రధాన ప్రణాళిక ప్రకారం,సుమారు నాలుగు అంతస్తులతో 30,000 చదరపు అడుగుల విస్తీర్ణం లో ఒక ఆధునిక కార్యాలయ భవనం నిర్మించబడుతోంది. ఈ స్టార్టప్ సెంటర్ లో వివిధ వ్యాపార సౌకర్యాలు ఏర్పాటుచేయబడతాయని, సుమారు100--120 మంది కూర్చొనే పెద్ద సమావేశ మందిరం ఉంటుందని, అదనంగా వివిధ పరిమాణాల్లో 5--6 మినీ కాన్ఫరెన్స్ హాళ్లు ఏర్పాటు చేస్తామనన్నారు. అలాగే 25--30 మంది కూర్చునే మరో కాన్ఫరెన్స్ హాల్ కూడా ఉంటుందని, చిన్న చిన్న చర్చల కోసం 4--5 మంది కలిసి కూర్చునే డిస్కషన్ క్యూబికల్స్ కూడా ఏర్పాటు చేస్తామని, స్టార్టప్‌ల అభివృద్ధి లో పలు అంశాలు ఒక దాని కొకటి అనుసంధానంగా ఉంటాయని,అయితే అందులో మెంటర్‌షిప్ (వీవక్శీతీంప్ట్రజూ) అత్యంత కీలకమైన అంశం అన్నారు. ఈ స్టార్టప్ కేంద్రంలో మెంటర్‌షిప్ ను ఒక ముఖ్యమైన ప్రాథమిక సూత్రంగా నిర్ధారించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ గా... నా పదవీకాలం సాధారణంగా 2 లేదా 3 సంవత్సరాలు మాత్రమే ఉంటుందని, కలెక్టర్ గా జిల్లా లో ఇక్కడ అవసరమైన అన్ని వ్యవస్థ లను ఏర్పాటు చేయడం, అందరినీ ఒక చోటుకు తీసుకురావడం,వివిధ అంశాలను ఒక దానితో ఒకటి అనుసంధానం చేయడం ద్వారా మరింత అభివృద్ధికి అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. ఆ తర్వాత ఈ వ్యవస్థను మీలాంటి వారు--- అంటే పరిశ్రమల ప్రతినిధులు, అకాడమియా నుంచి వచ్చిన వారు,ఆర్థిక సంస్థల ప్రతినిధులు ముందుకు తీసుకెళ్లాలని,ఈ ఎకో సిస్టమ్‌ను మీరే నడిపించాలన్నారు. వివిధ వనరుల నుంచి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి దీని నిర్వహణ మాత్రం లాభాపేక్ష లేని విధంగా లేదా కార్యకలాపాలు కొన సాగడానికిఅవసరమైనంత వరకు మాత్రమే ఉండే విధంగా ఉండాలని,అలా ఉంటేనే స్టార్ట్ అప్ కడప కార్యకలాపాలు నిరంతరం కొనసాగుతాయనన్నారు. అలాగే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో కలెక్టర్ కూడా ఉంటారని,పరిశ్రమలే ముందుకు వచ్చి ఈ వ్యవస్థను నడపాలనే నా ఆకాంక్ష అన్నారు. ఈ "స్టార్టప్ కడప" అనే కార్యక్రమం మరో ప్రభుత్వ శాఖలా కాకుండా... ఇది నిజంగా పరిశ్రమలు, నిపుణులు కలిసి నడిపే ఒక ఎకోసిస్టమ్ గా ఉండాలని, అలాగే మనకు ఆంధ్ర-- ఇండియా నెట్‌వర్క్ కూడా ఉందని,ఈ ప్రాజెక్టు కు కార్పొరేట్ భాగస్వామ్య సంస్థలు కూడా మద్దతు ఇస్తున్నాయని తెలిపారు.. ఉదాహరణ కు అదానీ ,షిర్డీ సాయి సెంచరీ ప్లై ,యూసీఎల్ వంటి సంస్థలు భాగ స్వామ్యంగా ఉన్నాయి. ప్రస్తుతం సంస్థాగత వ్యవస్థ ఏర్పాటుపై పని జరుగుతోందని,మీలాంటి వ్యక్తుల నుండి సూచనలు, ఆలోచనలు తెలుసు కోవాలని మేము కోరు కుంటున్నామనన్నారు. ఒక మంచి సంస్థాగత విధానం ఏర్పడటం ఈ కార్యక్రమం విజయానికి అత్యంత కీలక అంశం. మీరు కొంత సమయం కేటాయించి మీ అభి ప్రాయాలు తెలియజేస్తే మాకుఉపయోగపడుతుందని ఎన్ ఆర్ ఐ లను కోరారు .ఈ ప్రాజెక్టు ను ప్రారంభించడానికి మరో 60 రోజుల్లో ప్రారంభించాలనే ప్రణాళిక ఉంది. మీలా అనుభవం ఉన్న వ్యక్తులు ఎప్పుడైనాబి కడప కు వచ్చినప్పుడు లేదా స్వగ్రామానికి వచ్చిన సమయంలో కొంత సమయం కేటాయించి స్టార్టప్ కడప కేంద్రానికి రావాలని కోరారు.అక్కడ సుమారు మూడు నుంచి నాలుగు గంటలు గడుపుతూ యువతతో మీ అనుభవాలను పంచు కోవచ్చునన్నారు.. యువ పారిశ్రామిక వేత్తలకు మీరు ఉప న్యాసాలు ఇవ్వడం,చిన్న సమూహాలతో చర్చలు నిర్వహించడం,కొత్త ఆలోచనలపై మార్గనిర్దేశం చేయడం వంటి కార్య క్రమాలు చేపట్టవచ్చునని, ప్రారంభ దశలో ఉన్న స్టార్టప్ లకు ఆలోచనలను అభివృద్ధి చేయడంలో సహకరించవచ్చునని కోరారు. అలాగే వారికి హ్యాండ్ హోల్డింగ్,కోలాబరేషన్, కోవర్కింగ్ వంటి విధానాల ద్వారా సహాయం చేయ వచ్చునని,ఈ విధమైన అన్ని కార్యక్రమాలకు స్టార్టప్ కడప కేంద్రం పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇక స్టార్టప్‌ల విస్తరణ, వేగవంతమైన అభివృద్ధి కోసం కూడా అవసరమైన మద్దతు వ్యవస్థలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందులో బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, అకౌంట్స్,ఫైనాన్స్ వంటి రంగాలకు సంబంధించిన సేవలు కూడా అందు బాటులో ఉంచుతామని తెలిపారు ఇప్పటి కే మనకు ఉన్న నైపుణ్యాలను సరైన అవకాశాలతో, సాంకేతిక సామర్థ్యాలతో మరింత వేగంగా అభివృద్ధి చేయవచ్చునని,ఎప్పుడూ బయట మార్కెట్ కోసం మాత్రమే ఉత్పత్తులు తయారు చేయకుండా, స్థానిక వనరులను ఉపయోగించి స్థానికంగానే మార్కెట్‌ను సృష్టించడం. ఇది ఈ సమయంలో చాలా విలువైన ఆలోచన అన్నారు. ఎన్ ఆర్ ఐ లు మాట్లాడుతూ....మన ప్రాంతం లోని ప్రజలను, స్థానిక వ్యాపారులను విశ్వసిస్తూ వారు స్వయం గా ముందు కొచ్చి మార్పు తీసుకురావడానికి ప్రయత్నించడం చాలా ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమంలో నాకు కనిపించిన అతిపెద్ద విషయం అదే అన్నారు. కడప ప్రాంతం గురించి నాకు బాగా తెలుసునని, నేను అక్కడే పుట్టి పెరిగానని,ఇప్పటికీ తరచూ అక్కడికి వెళ్తుంటానని,అక్కడి ప్రజల్లో ఉన్న ఉత్సాహం, సంకల్పం నాకు కనిపిస్తుందని,వారు ఏదైనా కార్యక్రమంలో పాల్గొని ముందుకు రావాలనే తపన కలిగి ఉన్నవారనన్నారు. గ్రామ స్థాయిలో,సమాజ స్థాయి లో వారికి అవకాశాలను సృష్టించడం. ఈ సమయంలో అలాంటి అవకాశాలు చాలా అవసరమని,ఇదే సమయం లో ప్రపంచం కూడా కొత్త దిశ లో ముందుకు వెళ్తోందని,ఇప్పుడు కేవలం ఐటీ మాత్రమే కేంద్రంగా లేదని,వ్యవసాయం, తయారీ రంగం , ఖనిజ వనరులు వంటి రంగాలు కూడా చాలా ముఖ్యంగా మారుతున్నాయనన్నారు . స్టార్ట్ అప్ కడప కార్యక్రమం లో మీ అందరి భాగస్వామ్యం తో మరింత ముందుకు తీసుకు వెళ్తామని,ఈ విషయంలో జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.

# ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలు విజయోస్తు....

**విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికావద్దు...**

**విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అర్ధగంట ముందుగానే చేరుకోండి**

**జిల్లాలో ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహణ కు అన్ని ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



వై ఎస్ ఆర్ కడప జిల్లా మహి న్యూస్ మార్చి 15: ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలు తేది:16-03-2026 నుండి 01-04-2026 వరకు ప్రతిరోజు ఉ. 9.30 గంటల నుండి మ. 12.45 గంటల వరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య (రెగ్యులర్ ఒ ప్రైవేట్) మేనేజ్‌మెంట్ వారీగా అభ్యర్థుల వివరాలు ప్రభుత్వ పాఠశాలల నుండి రెగ్యులర్‌గా 5,960 మంది బాలురు, 7,526 మంది బాలికలు మొత్తం 13,486 మంది

ప్రైవేట్ పాఠశాలల నుండి..
రెగ్యులర్‌గా 8,242 మంది బాలురు,
6,003 మంది బాలికలు కలిపి మొత్తం 14,245 మంది
రెగ్యులర్ అభ్యర్థులు మొత్తం: 27,731 మంది .
బాలురు:14,202 మంది
బాలికలు:13,529 మంది

ఒకసారి ఫెయిల్ అయిన ప్రైవేట్ అభ్యర్థులలో 284 మంది బాలురు, 137 మంది బాలికలు ఉండగా మొత్తం 421 మంది ఉన్నారు. పరీక్షల నిర్వహణకు నియామకాలు పరీక్షలను సమర్థవంతంగానిర్వహించేందుకు..

జిల్లాలో మొత్తం 167 మంది చీఫ్ సూపరింటెండెంట్లు,
67 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు
02 మంది అదనపు డిపార్ట్‌మెంటల్ అధికారులు
మాల్‌ప్రాక్టీసులను నివారించేందుకు...
7 ఫ్లయింగ్ స్క్వాడ్లు
30 సిట్టింగ్ స్క్వాడ్లు
పరీక్షల నిర్వహణ కోసం మొత్తం 1,624 మంది ఇన్విజిలేటర్లు
పరీక్షా కేంద్రాలు:167
వాటిలో...
'ఎ కేటగిరీ కేంద్రాలు -- 101
'బి' కేటగిరీ కేంద్రాలు -- 66
'సి' కేటగిరీ కేంద్రాలు -- 00
సున్నితమైన పరీక్షా కేంద్రాలు (జజ కెమెరాలు ఏర్పాటు)

గత పరీక్షల్లో నమోదైన సంఘటనల ఆధారంగా జిల్లాలో 9 సున్నితమైన పరీక్షా కేంద్రాలు....

ఈ కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ కోసం జజ కెమెరాలు ఏర్పాటు

ఆ కేంద్రాల వివరాలు:
జెడ్పీహెచ్ఎస్ (బాలురు), కందిమల్లాయపల్లి -- బి. మఠం
జెడ్పీహెచ్ఎస్ (బాలికలు), కందిమల్లాయపల్లి -- బి. మఠం
జెడ్పీహెచ్ఎస్ (బాలురు), కమలాపురం -- కమలాపురం
జెడ్పీహెచ్ఎస్ (బాలికలు), కమలాపురం -- కమలాపురం
జెడ్పీహెచ్ఎస్, ఎగువపేట -- సిద్ధవటం
జెడ్పీహెచ్ఎస్, వల్లూరు -- వల్లూరు
జెడ్పీహెచ్ఎస్ (బాలురు), వేంపల్లి -- వేంపల్లి
జెడ్పీహెచ్ఎస్ (బాలికలు), వేంపల్లి -- వేంపల్లి
జెడ్పీహెచ్ఎస్ (ఉర్దూ), మైదుకూరు -- మైదుకూరు
ఏపీఓఎస్ఎస్ ఎస్.ఎస్.సి పరీక్షలు -- 2026
ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఏపీఓఎస్ఎస్) పరిధిలో
జిల్లాలో మొత్తం 31 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు...
జోన్ వారీగా కేంద్రాల సంఖ్య:
కడప -- 04
జమ్మలమడుగు -- 06
ప్రొద్దుటూరు -- 11
కమలాపురం -- 04
మైదుకూరు -- 05
పోరుమామిల్ల -- 01

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో మొత్తం 2,424 మంది అభ్యర్థులు...

పురుషులు:1,344 మంది
మహిళలు:1,080 మంది ...
ఈ పరీక్షల నిర్వహణ కోసం
31 మంది చీఫ్ సూపరింటెండెంట్లు,
31 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు,
6 ఫ్లయింగ్ స్క్వాడ్లు,
16 సిట్టింగ్ స్క్వాడ్లు
328 మంది ఇన్విజిలేటర్లు నియామకం
పదవ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు
పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు.

పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు మరియు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది గానీ ,వ్యక్తులు గానీ ఉండరాదు.

పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిబ్బంది తో పటిష్ట భద్రత

పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు

పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు

పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేత

ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా నిర్వహణ

పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు

విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి హాజరు కావాలి

విద్యార్థులు వారి తల్లిదండ్రులు సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చూడండి

పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది పదవ తరగతి పరీక్షల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

జిల్లావ్యాప్తం గా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగినా వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలి

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**ఈ నెల 16 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు**

వై ఎస్ ఆర్ కడప,మహి న్యూస్ మార్చి 15: - ఈ నెల 16 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించు కోవాలని డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. - అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ " అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

### డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసారు

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com